# మూడవ యాత్ర మోషేతో

## సీయోను విమోచన గీతములు



క్రీస్తు బ్రెన్‌హాము రెండవ పరిచర్య

యెహోవా విమోచించినవారు సంగీతనాదముతో సీయోనునకు
తిరిగి వచ్చెదరు నిత్యసంతోషము వారి తలలమీద ఉండును
వారు సంతోషానందము గలవారగుదురు
దు:ఖమును నిట్టూర్పును తొలగిపోవును

– యెషయా 51:11

సీయోను విమోచన గీతములు అత్యున్నతమైన సంఘములోని సహోదరీ సహోదరులచే పరిశుద్ధాత్మ ప్రేరేపణతో వ్రాయబడి స్వరకల్పన చేయబడి పుస్తక రూపములో ముద్రించి అందించబడుచున్నవి.

---


**అత్యున్నత సంఘము**

టి.నర్సాపురం

ఏలూరు జిల్లా, ఇండియా



**9393831167**

www.therealsuperchurch.com

| S.No | Song | Pg.No | S.No | Song | Pg.No |
|---|---|---|---|---|---|
| 1. | మనము కనిపెట్టిన | 5 | 25. | తేజో నక్షత్రమా | 40 |
| 2. | యెహోవ ఖడ్గము | 6 | 26. | స్తుతియించుదాము | 42 |
| 3. | ఎఫెసీ సంఘమా | 8 | 27. | ఉత్తర దిక్కున | 44 |
| 4. | పలుకబడిన మాటయే | 10 | 28. | నాలో నీ ఆత్మ | 46 |
| 5. | యెహోవా దినము | 12 | 29. | తండ్రీ నీ కుమారుడు | 48 |
| 6. | కొండలు పెకలించే | 14 | 30. | ఉత్తరపు పటాలము | 50 |
| 7. | పురాతనమైన గుమ్మము | 16 | 31. | శక్తి హీనమైన | 52 |
| 8. | ఈ లోకము ఒక | 17 | 32. | పదం సాగుతూ | 54 |
| 9. | సిద్ధపడుము | 19 | 33. | మారు రూపాన | 56 |
| 10. | మహోన్నతుడా | 21 | 34. | నాలుగవ పరిశుద్ధుడు | 58 |
| 11. | మూడవ ప్రసవం | 22 | 35. | అంత్యకాల వర్తమాన | 60 |
| 12 | ఆదిలోనే నియమించబడిన | 24 | 36. | ఎగురుచున్న పక్షిరాజు | 64 |
| 13. | ఏమివ్వగలను | 25 | 37. | ఆది యందే నేనున్నా | 67 |
| 14. | పగలైతే మేఘ స్తంభం | 27 | 38. | పలు రూపముల వాక్యము | 69 |
| 15. | క్రీస్తు థామస్ ఎవరో | 28 | 39. | నీవు సొంత ప్రజలకు | 71 |
| 16. | వధువు సంఘమా | 29 | 40. | యుగములలోన | 72 |
| 17. | ఎంతో గొప్ప దేవుడవు | 30 | 41. | తన ప్రవర్తన అంతటిలో | 73 |
| 18. | నిజమైన సొలొమోను | 31 | 42. | శ్రీమంతుడా | 75 |
| 19. | మేం బోధించే బోధ | 32 | 43. | కనుగొంటివా | 77 |
| 20. | పరలోక పెండ్లి కుమారుడు | 33 | 44. | నూతనమైన ప్రత్యక్షత | 78 |
| 21. | ప్రత్యేక తరగతి | 34 | 45. | ద బ్రైట్ అండ్ ద మార్నింగ్ | 79 |
| 22. | నా గళమెత్తి నే పాడనా | 35 | 46. | నిన్న నేడు నిత్యము | 81 |
| 23. | పరిశుద్ధులు కాళ్ళు తుడుచు | 36 | 47. | ఇదిగో వస్తున్నారు | 82 |
| 24. | దేవుడైన మెస్సీయా | 38 | 48. | క్రీస్తు బ్రెన్‌హాం వస్తున్నారు | 83 |

| S.No | Song | Pg.No | S.No | Song | Pg.No |
|---|---|---|---|---|---|
| 49. | లెమ్ము లెమ్ము | 84 | | | |
| 50. | అవరోహణ క్రమము | 86 | | | |
| 51. | నిను ప్రేమించేవారి | 87 | | | |
| 52. | ఆరాధన పాత్రుడా | 88 | | | |
| 53. | శ్రమలైనా సంతోషమే | 89 | | | |
| 54. | వాట్ ఎ బ్రైటర్ | 91 | | | |

# 1. మనము కనిపెట్టిన యెహోవా

మనము కనిపెట్టిన యెహోవా ఇతడేనండీ..
మనము ఎదురుచూసిన మెస్సీయా ఇతడేనండీ.. (2)
అర్ధరాత్రి వచ్చెను.. దొంగ వలె వచ్చెను...
నల్లని ముసుగును.. ధరియించి వచ్చెను.. (2)
అర్ధరాత్రిలో.. ఒక వేకువ జాము వచ్చెను
ఆ వెలుగు లోనే క్రీస్తును చూశాము.. (2)
॥మనము కనిపెట్టిన॥

1.రక్త వర్ణ వస్త్రమును ధరియించుకొని..
శోభిత వస్త్రమును ధరియించుకొని..
బోస్రా నుండి బలాతిశయముతో.. 3(2)
ఎదోము నుండి వచ్చుచున్న ఇతడెవరండీ..
గంభీరముగా నడుచుచున్న ఇతడవరండీ.. (2)
॥మనము కనిపెట్టిన॥

2.నీతిని కవచముగా ధరియించుకొని..
తలమీద శిరస్త్రాణం ధరియించుకొని..
హిత వత్సరము మన దేవుని ప్రతిదండన.. 3(2)
తూర్పునుండి వచ్చుచున్న ఇతడెవరండీ..
గర్జనగా నడుచుచున్న ఇతడెవరండీ.. (2)
॥మనము కనిపెట్టిన॥

3.అవిసె నార బట్టలను ధరించుకొని..
లేఖకుని సిరాబుడ్డి నడుమునకు కట్టుకొని..
కనికరమే లేకుండ హతము చేయుచు... 3(2)

సంహారం చేయుటకు ఇతడెవరండీ..
క్రూరమైన పక్షిలా ఇతడెవరండీ... (2)

॥మనము కనిపెట్టిన॥

## 2. యెహెూవా ఖడ్గము

యెహెూవా ఖడ్గము.. బలమైన ఖడ్గము..
యెహెూవా ఖడ్గము.. పదును గల ఖడ్గము.. (2)
రెండంచుల వాడియైన ఖడ్గము..
శత్రువులను తెగనరికే ఖడ్గము.. (2) యెహెూవా ఖడ్గము..

1. ఆదియందు వాక్య ముండెను.. వాక్యము దేవుని యొద్ద ఉండెను
ఆవాక్యమే.. శరీరధారియై..
క్రీస్తు థామస్ రూపములో.. మన మధ్యలో నివసించెను.. 3(2)
ఆ వాక్యము నమ్మనివారే.. క్రీస్తు విరోధి..
ఎవరయ్యా క్రీస్తు విరోధి.. ఆ వాక్యము నమ్మనివారే క్రీస్తు విరోధి.. ॥2॥

॥యెహెూవా ఖడ్గము॥

2. సమీపించరాని తేజస్సులో ఉండెను..
లోకమాయన మూలముగా కలిగియుండెను..
ఆ వెలుగే లోకమునకు వచ్చియుండెను
ఆ వాక్యమే.. శరీరధారియై..
క్రీస్తు థామస్ రూపములో మనమధ్యలో నివసించెను.. 5(2)
ఆ వాక్యము నమ్మని వారే.. క్రీస్తు విరోధి..
ఎవరయ్యా క్రీస్తు విరోధి.. ఆ వాక్యము నమ్మనివారే క్రీస్తు విరోధి.. ॥2॥

॥యెహెూవా ఖడ్గము॥

3. ఆదియందు.. దేవుని ఆత్మ.. జలములపైన అల్లాడు చుండెను..

ఆ వాక్యమే.. శరీరధారియై..

క్రీస్తు థామస్ రూపములో కృపా సత్య సంపూర్ణునిగా మనమధ్యలో నివసించెను3(2)

ఆ వాక్యము నమ్మనివారే.. క్రీస్తు విరోధి..

ఎవరయ్యా క్రీస్తు విరోధి.. ఆ వాక్యము నమ్మనివారే క్రీస్తు విరోధి.. ॥2॥

॥యెహోవా ఖడ్గము॥

## 3. ఎఫెసీ సంఘమా

ఎఫెసీ సంఘమా.. పరిశుద్ధ సంఘమా..
దేవునితో సమాంతర సంఘమా..
సత్యమైన సంఘమా.. బిలాము బోధను తన్నివేసిన సంఘమా..
అపోస్తుల బోధలో నిలిచియున్న సంఘమా..
నీతి గల సంఘమా.. నికోలయ క్రియలను ద్వేషించిన సంఘమా..
యెహోషువ గ్రంథానికి సమాంతర సంఘమా .... 6(2)

1.నీ శృంగము ఇనుపదిగాను.. నీ డెక్కలు ఇత్తడిగాను..
చేయబడి ఉన్నవి లేచి నిలువుము.. (2)
కొండలను పిండి చేయుము.. పర్వతములు చితుక ద్రొక్కుము ॥2॥
లేచి నిలువుము.. చితుక ద్రొక్కుము.. ॥2॥
॥ఎఫెసీ సంఘమా॥

2.క్రీస్తు యొక్క జీవము నీలోనే ఉన్నది..
ఆయన సామర్థ్యము.. ఆయన అధికారము.. నీలోనే ఉన్నది (2)
నీవు అగ్ని జ్వాలగున్నావు లేచి నిలువుము..
శత్రువు యొక్క గవినిని స్వాధీన పరచుకొ.. (2)
నీ స్వాస్థ్యమును స్వతంత్రించుకో.. నీ స్థానములో నిలిచియుండుము ॥2॥
॥ఎఫెసీ సంఘమా॥

3.ఆయన యందు నీవున్నావు.. నీ యందు ఆయన..
తండ్రి యందు మీరు ఏకమైయున్నారు.. (2)
జీవ వాక్యమును నీవు చేర్చుకున్నావు..
వాక్యములో వాక్యముగా మార్చబడ్డావు.. (2)

లేచి నీ స్వాస్థమును స్వతంత్రించుకో..

లేచీ నీ స్థానములో.. నిలిచియుండుము.. (2)

॥ఎఫెసీ సంఘమా॥

4. ఆయన ఎముకలలో ఎముకగా.. మాంసములో మాంసముగా..

రక్తములో రక్తముగా ఆయన నుండే నీవు బయటకొచ్చావు..

ఆయన ఎముకలో ఎముకగా మాంసములో మాంసముగా..

రక్తములో రక్తముగా ఆయన నుండే నీవు తీయబడ్డావు..

ఆయన లోనే సగ భాగమయ్యావు... ఆయన నుండే నీవు బయటకొచ్చావు..

ఆయన నుండే నీవు తీయబడ్డావు..ఆయన లోనే సగ భాగమయ్యావు..

॥ఎఫెసీ సంఘమా॥

## 4. పలుకబడిన మాటయే

పలుకబడిన మాటయే మూల విత్తనం..
ఎగురుచున్న పక్షిరాజు వర్తమానము.. (2)
దేవుని మర్మమంతా ఆ గింజ లోనే ఉన్నది
ఆ గింజలోనే దేవుడు దాగియుండెను.. (2)
పరిశుద్ధాత్మ మనకు దానిని బయలు పరచెను..
ఆ బయలు పాటే మనం పొందియున్నాము ॥2॥

॥పలుకబడిన మాటయే॥

1.పాతి పెట్టబడిన గింజలోని జీవమే..
మొక్కలోకి వచ్చి చేరి ఉండెను.. (2)
నీటి కాలువొద్దున నాటబడినదై..
ఆ మొక్కయే అంకురమేసెను.. (2)

॥పలుకబడిన మాటయే॥

2.అంకురమేసిన ఆ మొక్కే ఎదుగు చుండెను..
ఆకు వాడక ఎదుగుచుండెను.. (2)
ఆ మొక్కయే.. బలము పొందుచూ..
ఆ మొక్కయే చెట్టుగా మారెను.. (2)

॥పలుకబడిన మాటయే॥

3.ఆ చెట్టే ఎదిగి వృక్షమాయెను..
ఆ వృక్షమే వధువు వృక్షమాయెను.. (2)
ఆ వృక్షమే ఫలములిచ్చెను..
ఆ ఫలములే మరలా గింజగా మారెను.. (2)

॥పలుకబడిన మాటయే॥

4.ఆ గింజయే వాక్యమాయెను..

ఈ గింజలు కూడా వాక్యమాయెను.. (2)

ఆ గింజలోనే జీవమున్నది..

ఈ గింజలో కూడా జీవమున్నది.. (2)

॥పలుకబడిన మాటయే॥

5. ఆ గింజయే సృష్టి చేసెను

ఈ గింజలు కూడా సృష్టి చేయును (2)

ఆ గింజ ఏమైతే చేసి యుండెనో..

ఈ గింజలు కూడా అదే చేయును.. (2)

॥పలుకబడిన మాటయే॥

# 5. యెహోవా దినము

యెహోవా దినము వచ్చుచున్నది..
భయంకర దినము వచ్చుచున్నది..
రోధించే దినము వచ్చుచున్నది..
అంగలార్చు దినము వచ్చుచున్నది.. 4(2)
అంధకారము.. కమ్ముచున్నది.. ॥2॥
వాక్యమనే వెలుగు దాటుచున్నది.. దాటుచున్నదీ..

॥యెహోవా దినము॥

1. నోవహు దినములలో తీర్పు వచ్చెను..
భూమిపైన జలములతో నిండియుండెను..
నోవహు దినములలో జరిగినట్లుగానే..
ఈ చివరి దినములలో జరుగునని చెప్పెను 4(2)
భయంకర తుఫాను వచ్చుచున్నది.. ॥2॥
ముంచుకొస్తున్న తుఫాను వచ్చుచున్నది. ॥2॥

॥యెహోవా దినము॥

2. లోతుయొక్క దినములతో తీర్పువచ్చెను..
అగ్ని గంధకములతో నిండియుండెను..
లోతు యొక్క దినములలో జరిగినట్లుగానే..
ఈ చివరి దినములలో జరుగునని చెప్పెను.. 4(2)
భయంకర అగ్నియు వచ్చుచున్నది.. ॥2॥
క్రీస్తు బ్రెన్‌హాం కళ్ళల్లో అగ్ని జ్వాలలు.. ॥2॥

॥యెహోవా దినము॥

3. సంఘము తన స్థానమునకు వచ్చియున్నది..

ప్రభువు యొక్క దినమును గుర్తించినది..
అధికారం సామర్థ్యం పొందుకున్నది..
భూమి ఆకాశమును కదిలించుటకు.. 4(2)
నిద్రించిన పరిశుద్ధుల్ని పిలుచుచున్నది.. ॥2॥
బయలుదేరు సమయము వచ్చియున్నది. ॥2॥

॥యెహోవా దినము॥

## ౬. కొండలు పెకలించే

కొండలు పెకలించే.. సమయమిదే..
నీ మాటతోనే పెకిలించబడును..
భూమి ఆకాశమును కదిలించుము..
నీ మాటతోనే కదిలించబడును.. 4(2)
బుద్ధిగల కన్యక లేచి నిలువుము..
నీ ధివిటీని నూనెతో నింపుకొనుము..
నీ కోసమే తలుపు తెరచియున్నది..
నీవు వస్తే లోనకు మూయబడును.. 2(2)

॥కొండలు॥

1. దానియేలు చెప్పిన ప్రవచనము.. నీకోసమే.. వేచియున్నది.. ॥2॥
పరిపూర్ణ విశ్వాసమును కలిగియుండుము
గొప్ప కార్యములు నీవు చేసెదవు.. (2)
కుంటివారు.. గ్రుడ్డి వారు.. మూగవారు.. చెవిటివారు
నీ మాటతోనే స్వస్థత నొందెదరు.. (2)

॥కొండలు॥

2.క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పిన ప్రవచనము.. నీకోసమే వేచియున్నది.. ॥2॥
పరిపూర్ణ విశ్వాసమును కలిగియుండుము..
ఆయన కన్నా గొప్ప క్రియలు చేసెదవు.. (2)
సూర్యుడు.. చంద్రుడు.. నక్షత్రములు.. భూమి ఆకాశము
నీ మాటతోనే సృష్టించబడును.. (2)

॥కొండలు॥

3.యెషయా చెప్పిన ప్రవచనము.. మరియలోనే నెరవేరెను.. ॥2॥
ఆ వాక్యమే మరలా ప్రవచనమాయెను..

ఆ వాక్యమే నీలో ఉన్నది..                                        (2)

యెహోవా ఈలాగు సెలవిచ్చెను..

అని ఆకాశము నుండి అగ్నిని దించెదవు..                        (2)

॥కొండలు॥

4. నీకోసమే కొంచెం సమయము ఉంచెను.. అందుకే ఆయన ఆలస్యమాయే..

నీకోసమే కొంచెం సమయము ఉంచెను.. పెండ్లికుమారుని రాక ఆలస్యమాయే..

ఈ లోకమనే దుమ్ము దులుపుకొనుము..

ఆయన చిత్తమును నీవు గ్రహించుము..                              (2)

యోహాను 5:9 లో వాక్యమే..

క్రీస్తు బ్రెన్‌హాం నామములో ఆజ్ఞాపించెదవు..                   (2)

॥కొండలు॥

5. బలమైన సేనగా లేచినిలువుము.. విమోచన పథకము పూర్తి చేయుము..॥2॥

యాయేలు వలే లేచి నిలువుము..

దేవుని యొక్క చిత్తమును నెరవేర్చుము..                          (2)

ఎవరి పాపములు క్షమియింతువో.. వారి పాపములే క్షమియించబడును..

ఎవరి పాపములు నిలిపియుంచెదవో.. వారి పాపములు నిలిచియుండును..(2)

॥కొండలు॥

6. సర్వశక్తురాలిగా నీవు ఉన్నావు.. హృదయాలోచనలు బయలుపరచెదవు..॥2॥

దేవుని యొక్క మహిమ అంతా నీలో ఉన్నది..

క్రీస్తు బ్రెన్‌హాం నామమును హెచ్చించుము..                     (2)

చనిపోయిన వారిని తిరిగి లేపెదవు..

అపవిత్రాత్మలకే నీవు ఆజ్ఞాపించెదవు..                            (2)

॥కొండలు॥

# 7. పురాతనమైన గుమ్మములారా

పురాతనమైన గుమ్మములారా తల ఎత్తుడి..
ఈ రాజు వస్తున్నాడు పైకెత్తుడి..
పురాతనమైన తలుపులారా దారియ్యుడి..
మహిమ గల ఈ రాజుకు దారి తొలగుడి.. 4(2)

॥పురాతనమైన॥

1. తలమీద తెల్లని పాగాను పెట్టి..
ప్రశస్తమైన వస్త్రముతో అలంకరించెను..
యాజకుని వస్త్రాలు తీసివేసి..
రాజ వస్త్రాలే అలంకరించెను.. 4(2)
అలంకరించబడిన వాడై ఈ రాజుకు..
బలశూరుడైన ఈ రాజుకు..
సైన్యములకు అధిపతియగు ఈ రాజుకు..

॥పురాతనమైన॥

2. దావీదు వేరు చిగురై చిగురించెను..
ఆ చిగురే ఎదిగి ఫలియించెను..
ఈ మందిరమునకు అధికారియై..
ఠీవిగా నడుచుచు వస్తున్నాడు.. 4(2)

॥అలంకరించబడిన॥ ॥పురాతనమైన॥

3. దావీదు సింహాసనమును స్థిరపరచుటకు..
సొలొమోను రాజుగా వస్తున్నాడు..
వెయ్యేండ్ల పరిపాలనలో రాజుగా ఉండుటకై..
అభిషేకించబడిన వాడై వస్తున్నాడు.. 4(2)

॥అలంకరించబడిన॥ ॥పురాతనమైన॥

4. ఏదెను తోటకు ఆదామే రాజు..
అవ్వ.. ఆదాములే పరిపాలించెను..
వధువుతో కలిసి పరిపాలించుటకు..
నల్ల ఆదాముగా వస్తున్నాడు.. 4(2)

॥అలంకరించబడిన॥ ॥పురాతనమైన॥

## 8. ఈ లోకము ఒక

ఈ లోకము.. ఒక పాప లోకము ఈ లోకంలో మేము ఉండలేమయ్యా..
ఈ లోకము.. ఒక శాప లోకము ఈ లోకంలో మేము బ్రతుకలేమయ్యా..
ఈ లోకము.. ఒక దుర్వాసన.. ఈ వాసనలో మేము జీవించలేమయా.. 3(2)

॥ఈ లోకము॥

1. రాత్రికాలపు జామున.. మంచు బిందువు జారెను..
ఆ మంచు బిందువు ఎదురుచూచుచుండెను.. (2)
నేనుండు స్థలమునకు మరల వెళ్ళిపోదును..
నా యజమనుడు వస్తే తిరిగి వెళ్ళిపోదును.. (2)

॥ఈ లోకము॥

2. మంచు బిందువు లాగ మేము ఎదురుచూచుచుంటిమి..
నీ రాకడ కోసము సిద్ధపడి ఉంటిమి.. (2)
చివరి గొర్రె కోసము.. ప్రార్థించుచుంటిమి
ఆ గొర్రె వస్తే.. ఎగిరి వెళ్ళిపోదుము.. (2)

॥ఈ లోకము॥

3. పేదరాలు అయిన ఆ చిన్న సోదరి..
రాజకుమారుడిచ్చిన వాగ్దానమును..

మాట ఇచ్చినవాడు.. నమ్మదగినవాడని.. 3(2)

దినదినము రోజులను లెక్కపెట్టుచూ..

ఆ రోజు కోసము ఎదురుచూచుచుండెను..

నీవు వచ్చి మమ్ములను త్వరగా తీసుకెళ్ళుము..

ఆ రోజు కోసము ఎదురుచూచుచుంటిమి..

॥ఈ లోకము॥

4. నీ ఆలయము పరిశుద్ధమైనది..

అపవిత్రమైనదేదీ ప్రవేశించకూడదు..

ఆ ఆలయమే మా దేహము.. 3(2)

దినదినము మేము మా హృదయమును..

నీ వాక్యముతో మేము శుద్ధి చేయుచుంటిమి.. (2)

॥ఈ లోకము॥

## ౨. సిద్ధపడుమూ

సిద్ధపడుమూ.. సిద్ధపడుమూ..
ఎత్తబాటుకూ.. నీవు సిద్ధపడుమూ.. (2)
తెల్లవారెనూ.. తెల్లవారెనూ..
నీతి సూర్యుడు వచ్చే సమయమాయెనూ.. (2)
లెమ్ము తేజరిల్లుము.. వెలుగు వచ్చెను..
నీ మీదకే.. వెలుగు ప్రకాశించెనూ.. (2)
॥సిద్ధపడుమూ॥

1. కన్నులు తెరచి చూడు నీ చుట్టు చూడుమూ..
చీకటియే.. కమ్మియుండెను.. (2)
నీకు మాత్రమే.. వెలుగు ఉండెను..
నీ వెలుగు లోనికి జనములు వచ్చెదరు.. (2)
ఎంతగ నిన్ను ప్రేమించెను.. అన్నిటి కన్నా మిన్నగను..
ఆయన నిన్ను ప్రేమించెను.. ప్రాణము కన్నా మిన్నగను.. (2)
॥సిద్ధపడుమూ॥

2. భూరాజులందరూ కూడి వచ్చెదరు..
నీ కాంతిని.. చూడ వచ్చెదరు.. (2)
కటిక చీకటి మాకు కమ్మియుండెను..
సీయోనుకు వెలుగు ఉండెను.. (2)
ఏడ్చుచూ సాగుచూ పరుగున వచ్చెదరు..
నీ మహిమను చూచి వారు సాగిలపడెదరు.. (2)
॥సిద్ధపడుమూ॥

3. పడమటి దిక్కు వారు భయముతో వచ్చెదరూ..

పక్షిరాజు రెక్కలపై ఎగురుతూ వచ్చెదరూ.. (2)

సీయోను ఎక్కడ..? సీయోను ఎక్కడ..?

సీయోనులోనే మా దేవుడు ఉన్నాడు.. (2)

సీయోనుకు మాకు దారి చూపుడి..

సీయోనుతో మేము కలసియుందుము.. (2)

॥సిద్ధపడుమూ॥

4. శిరస్సుగా క్రీస్తు ఉన్నాడు..

భుజములను నిన్ను సూచించే.. (2)

రాజ్యభారమంతా నీ మీదే ఉండెను..

నీవు మాత్రమే మోయగలవు.. (2)

దేవుడు.. క్రీస్తులో దాగినట్లుగా..

క్రీస్తు.. నీలోనే దాగియుండెను.. (2)

॥సిద్ధపడుమూ॥

## 10. మహోన్నతుడా..

మహోన్నతుడా.. క్రీస్తు బ్రెన్‌హోమా.. సకల సృష్టికి నీవు కారణభూతుడా..(2)
ముద్రలు విప్పిన గొర్రెపిల్ల స్తుతియు మహిమ ఘనత ప్రభవములు
యుగయుగములకు పొందనర్హుడు నీవేనయ్యా.. (2)
క్రొత్త కీర్తన పాడి నిన్నారాధింతుము..
క్రొత్త కీర్తన పాడి నిను కొనియాడుదుము..

॥మహోన్నతుడా॥

1. సర్వశక్తిగల దేవా.. సర్వోన్నతమైన దేవా..
సర్వాంతర్యామి అయిన దేవా.. సర్వజ్ఞాని యైన దేవా..
సకల సృష్టికి నీవు సృష్టికర్తవు.. బలిష్టుడైన దూతగా దిగి వచ్చితివి.. 3(2)
క్రొత్త కీర్తన పాడి నిన్నారాధింతుము..
క్రొత్త కీర్తన పాడి నిను కొనియాడెదము..
ముద్రలు విప్పిన గొర్రెపిల్లకు.. సాగిలపడి నమస్కరింతుము..

॥క్రొత్త కీర్తన॥ ॥మహోన్నతుడా॥

2. యెహోవా దేవా.. యెహోవా నిస్సీ.. యెహోవా రాఫా..
యెహోవా షమ్మా.. యెహొవా యీరే..
వధింపబడుటకు నీవు గొర్రెప్లిలగా వచ్చితివి.. 3(2)

॥క్రొత్త కీర్తన॥ ॥మహోన్నతుడా॥

3. ఆదికి ముందే ఉన్న దేవా.. అద్వితీయ దేవుడా..
యాజకత్వం చేయుటకు మెల్కీసెదేకుగా వచ్చావు..
విమోచించడానికి నీవు బంధువునిగా మారావు..
భూమికి ఆకాశానికి ఆదిసంభూతుడా.. 4(2)

॥క్రొత్త కీర్తన॥ ॥మహోన్నతుడా॥

4. నీతికి రాజువి నీవేనయ్య.. సమాధానపు రాజువి..
తల్లిదండ్రీ లేనివాడా.. వంశావళి లేనివాడా..
ఆది అంతము లేనివాడా.. షాలేము రాజా.. 3(2)
॥క్రొత్త కీర్తన॥ ॥మహోన్నతుడా॥

5. ఉన్నవాడు అనువాడు.. అల్ఫాయు ఒమేగా..
భూత భవిష్యత్ కాలము నుండే..
సర్వాధికారియగు మన ప్రభుకే.. 3(2)
॥క్రొత్త కీర్తన॥ ॥మహోన్నతుడా॥

## 11. మూడవ ప్రసవం

మూడవ ప్రసవం ముగించబడినది.. దేవ కుమారుడు జన్మించెను..॥2॥
ఈ కుమారుని నీవు ముద్దు పెట్టుకో..
లేని యెడల తీర్పు నిన్ను తాకియుండును..
ఈ కుమారుని నీవు చేర్చుకొనుము.. లేని యెడల ఉగ్రత పాలవుదువు..3(2)
ఈ కుమారుడుని చేర్చుకొనువారే..
మరణములో నుండి జీవములోనికి దాటియుందురు.. (2)
॥మూడవ ప్రసవం॥

1. క్రైస్తవులారా ఆలకించుడి.. మేము ప్రకటించే వాక్యం వినుడి..
బోధకులారా చెవియొగ్గుడి.. మరొక అపొస్తుల బోధ వినుడి.. (2)
సర్వశక్తి గల దేవుడు.. క్రీస్తు థామస్ రూపంలో సంచరించెను..
సర్వశక్తి గల దేవుడు.. క్రీస్తు థామస్ రూపంలో నివసించెను..
॥మూడవ ప్రసవం॥

2. నేనే తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు..
అని చెప్పిన ఆ దేవుడే క్రీస్తు థామస్ రూపంలో దిగి వచ్చెను.. (2)

ఆకాశము భూమియు జలధారలను కలుగజేసిన వానికే నమస్కరించు.. ॥2॥

॥మూడవ ప్రసవం॥

3. ఈ బోధ కాక వేరొక బోధను మీ మధ్యలో మేము ప్రకటించిన..
పరలోకం నుండి వచ్చు దూతయైనను మీమధ్యలో ప్రకటించిన శాపగ్రస్తులమే..(2)
పరలోకానికి మార్గము ఇది తప్ప వేరొక మార్గం లేనే లేదయ్యా.. ॥2॥

॥మూడవ ప్రసవం॥

4. యేసు క్రీస్తు అయినా.. క్రీస్తు బ్రెన్‌హాం అయినా.. ఈ ఘడియలో వారు జీవించినా
మేము ప్రకటించే ఈ వాక్యమే వారు కూడా బోధింతురు.. (2)
నీ దినము దాని వర్తమానము గుర్తించుము నీవు గమనించుము.. ॥2॥

॥మూడవ ప్రసవం॥

5. విశ్వాసము ఇక ముగియుచుండే.. త్వరగా నీవు విశ్వసించుము..
ప్రత్యక్షత ద్వారా మూయబడును త్వరగా నీవు లోనికి రమ్ముము.. (2)
ఈ వాక్యము నీవు విశ్వసించితే పరిశుద్ధాత్మను నీవు పొందుకొందువు..
ఈ వాక్యము నీవు త్రోసివేసితే మృగము యొక్క ముద్రను పొందుకొందువు..

॥మూడవ ప్రసవం॥

## 12. ఆదిలోనే నియమించబడిన

ఆది లోనే నియమించబడిన దేవుని సంఘమిది..
అనాది లోనే నిర్ణయించబడిన పరిశుద్ధ సంఘమిది.. (2)
దేవుని ఆత్మతో నింపబడిన సంఘమిది..
పరిశుద్ధాత్ముడే సంచరిస్తున్న సంఘమిది.. (2)
భయము చేత సంఘమునకు అడుగు పెట్టుదాము..
పరిశుద్ధ జీవితము జీవించుదాము..

॥ఆది లోనే॥

1. సంఘము వాక్యముతో నడుచుచుండగా..
పరిశుద్ధాత్మ తెరను కప్పుకొనియుండగా.. (2)
దారి తొలగవద్దు పాపము చేయవద్దు
పరిశుద్ధాత్మ మనలను హెచ్చరించుచున్నాడు.. (2)

॥భయము॥ ॥ఆది లోనే॥

2. ఇశ్రాయేలీయులు వాక్యముతో నడుచుచుండగా..
పరిశుద్ధాత్మ వారితో నడుచుచుండగా.. (2)
దారి తొలగెను పాపము చేసెను..
అగ్ని చేత దహియించిన ఆకానును చూడుము.. (2)

॥భయము॥ ॥ఆది లోనే॥

3. ఎలీషా కాలములో ఏమి జరిగెను..
గెహజీ అబద్ధము చెప్పియుండెను.. (2)
పరిశుద్ధాత్మ దానిని బయలుపరచెను..
గెహజీకి కుష్ఠ రోగం సంభవించెను.. (2)

॥భయము॥ ॥ఆది లోనే॥

4. అపొస్తలులు వాక్యముతో నడుచుచుండగా..

పరిశుద్ధాత్మ వారితో నడుచుచుండగా.. (2)

దారి తొలగెను పాపము చేసెను..

అననీయ సప్పీరాకు మరణమొచ్చెను.. (2)

॥భయము॥ ॥ఆది లోనే॥

## 13. ఏమివ్వగలను

ఏమివ్వగలను దేవా ఏమివ్వగలను..

ఏమివ్వగలను.. ఏమివ్వగలను..

నువ్వు చేసిన త్యాగముకు..

నీ జీవిత బలిదానముకు.. 2(2)

॥ఏమివ్వగలను॥

1. ఏడాది దూడలను అర్పించనా.. వందలాది పొట్టేళ్ళను బలి ఇవ్వనా దేవా..॥2॥
   ఇవి అన్నియూ.. నా సృష్టివి కాదా.. ఇవి అన్నియు నేను సృష్టించ లేదా..॥2॥
   అయితే.. ॥ఏమివ్వగలను॥
2. వేలాది నదులంతా.. విస్తార తైలము నీకిచ్చినా.. చాలునా దేవా..
   నా వెండి బంగారము నీకివ్వనా.. నా ఆస్తి అంతయూ అర్పించనా.. (2)
   ఇవి అన్నియూ.. నా సృష్టివి కావా.. ఇవి అన్నియు నేను సృష్టించలేదా..॥2॥
   అయితే.. ॥ఏమివ్వగలను॥
3. నీ జీవిత కథను నే చదువలేనయ్యా.. నువ్వు పడిన కష్టములు నే చూడలేనయ్యా..
   నీ సన్నిధిలో పడి కన్నీరే కార్చనా.. ఉపవాసములుండి ప్రార్థించమందువా..(2)
   ఇదియేనా నేను నిన్నడిగేది.. ఇదియేనా..నేను కోరుకునేది.. ॥2॥
   అయితే.. ॥ఏమివ్వగలను॥
4. జీవ మార్గముగా నన్నుంచినావయ్యా.. పరలోకపు గవినిగా నన్నుంచినావయ్యా..
   ఇంటింటా తిరిగి సువార్త చేయనా..నువ్వు చేసిన త్యాగమును ఎలుగెత్తి చాటనా..(2)

ఇదియేనా నేను నిన్నడిగేది.. ఇదియేనా నేను కోరుకునేది.. ॥2॥

అయితే.. ॥ఏమివ్వగలను॥

5. నీ శత్రువులను క్షమియించలేవా.. నీ తోటి సహోదరిని ప్రేమించలేవా..

దీన మనస్సు కలిగి జీవించలేవా.. నీ హృదయములో చిన్న చోటియ్యలేవా..(2)

ఇంతే కదా నేను నిన్నడిగేది.. ఇదియే కదా నేను కోరుకునేది.. ॥2॥

అయితే అదియే నేను చేసెదనయ్యా.. నిన్ను పోలి నేను నడిచెదనయ్యా..

నా శత్రువులను క్షమియించెదను నన్ను వలె పొరుగువారిని ప్రేమించెదను..

కనికరము కలిగి జీవించెదను.. విరిగి నలిగి హృదయాన్ని అర్పించెదను..2(2)

అయితే.. ॥ఏమివ్వగలను॥

# 14. పగలైతే మేఘస్తంభం

పగలైతే మేఘస్తంభం.. రాత్రైతే అగ్ని స్తంభం.. ॥2॥
షకీన మహిమలో ఉన్నావయ్యా..
మందసం పైన నిలిచావయ్యా.. (2)
॥పగలైతే మేఘస్తంభం॥

1. కానాను యాత్రలో ఆత్మగా ఉన్నావు..
బలి అర్పణలే వారిని అర్పించమన్నావు.. (2)
బలులన్నీ ఛాయగా మార్చేశావు.. ॥2॥
నిజమైన పస్కా బలి నీవయ్యావు.. ॥2॥
॥పగలైతే మేఘస్తంభం॥

2. ఆత్మయైన నీవే శరీరధారిగా వచ్చావు
బాప్తీస్మాలే వారికి ఇచ్చావు.. (2)
దిద్దుబాటు కాలంలో బాప్తీస్మాలను ఆపి.. ॥2॥
సంఘానికి నీవే భోజనమయ్యావు.. ॥2॥
॥పగలైతే మేఘస్తంభం॥

3. మూడవ యాత్రలో మోషేగా వచ్చావు..
ఆచారాలన్నీ నిలిపేశావు.. (2)
మూడవ మందిరము నిర్మించబడినది.. ॥2॥
నిత్యమైన నివాసమే నీవయ్యావు... ॥2॥
॥పగలైతే మేఘస్తంభం॥

## 15. క్రీస్తు థామస్ ఎవరో

క్రీస్తు థామస్ ఎవరో నీకు తెలుసా.. ఓ సోదరా!
క్రీస్తు థామస్ ఎవరో నీకు తెలుసా.. ఓ సోదరీ!! (2)
మానవుడై వచ్చినాడు మరణం జయించినాడు.. ॥2॥
మరొక ఎఫెసు సంఘానికి వారధిని కట్టినాడు.. ॥2॥
॥క్రీస్తు థామస్॥

1. ఇశ్రాయేల జనాంగమును నడిపించిన దేవుడు..
బానిసత్వం నుండి విడిపించిన దేవుడు.. (2)
క్రీస్తు థామస్‌గా ఇప్పుడు వచ్చెను..
సామాన్యముగా అది జరిగియుండెను. (2)
॥క్రీస్తు థామస్॥

2. మన యొక్క పాపాలు తనపైన వేసుకుని..
సిలువపై వ్రేలాడుతూ మరణించిన దేవుడు (2)
క్రీస్తు థామస్‌గా ఇపుడు వచ్చెను..
సామాన్యముగా అది జరిగియుండెను.. (2)
॥క్రీస్తు థామస్॥

3. రక్త సంబంధియగు విమోచకుడు..
ఏడు ముద్రలు విప్పిన దేవుడు.. (2)
క్రీస్తు థామస్‌గా ఇపుడు వచ్చెను..
సామాన్యముగా అది జరిగియుండెను.. (2)
॥క్రీస్తు థామస్॥

4. గర్జించే సింహమై.. మరో మారు వచ్చెను..

సైన్యములకు అధిపతియగు యెహోవా ఈయనే (2)

సామాన్యముగా అది జరిగియుండెను..

ఎత్తబడుటకు మమ్మును సిద్ధపరచెను.. (2)

॥క్రీస్తు థామస్॥

## 16. వధువు సంఘమా

వధువు సంఘమా! వధువు సంఘమా!

సత్యానికి స్తంభమైన సంఘమా..

సత్యమును ప్రకటించే సంఘమా.. ॥2॥

॥సత్యానికి స్తంభమైన॥

1. '0' అవర్ మెసింజర్‌ను కనుగొన్న సంఘమా... ॥2॥
   ఆ స్వరమే దేవుడని తెలుసుకున్న సంఘమా.. ॥2॥

॥సత్యానికి స్తంభమైన॥

2. థామస్‌లోనే బ్రెన్‌హామును చూసియున్న సంఘమా.. ॥2॥
   రూపాంతరమూ... పొందియున్న సంఘమా.. ॥2॥

॥సత్యానికి స్తంభమైన॥

3. 2వ స్వారీ పరిచర్యను కనుగొన్న సంఘమా.. ॥2॥
   నిత్య గుడారమును.. తెలుసుకున్న సంఘమా.. ॥2॥

॥సత్యానికి స్తంభమైన॥

4. దేవుని ప్రణాళికను తెలుసుకున్న సంఘమా... ॥2॥
   దేవునితో కలసి జీవించే సంఘమా... ॥2॥

॥సత్యానికి స్తంభమైన॥

5. దేవుని కుమారులు కాపుకాయు సంఘమా... ॥2॥

దేవునికే విజయమిచ్చు సంఘమా... ॥2॥

॥సత్యానికి స్తంభమైన॥

6. రక్షణ విమోచన కలిగియున్న సంఘమా.. ॥2॥

పరలోకంలో కాలు పెట్టియున్న సంఘమా.. ॥2॥

॥సత్యానికి స్తంభమైన॥

## 17. ఎంతో గొప్ప దేవుడవు

ఎంతో గొప్ప దేవుడవు నీవు.. అల్పులైన మాకు బయలుపడ్డావు.. ॥2॥

సామాన్యతలోనే దాగియున్న దేవుడవు ॥2॥

సామాన్యులకే నీవు బయలుపడ్డావు.. ॥2॥

॥ఎంతో గొప్ప॥

1. వేవేల దూతలే స్తుతియించినా.. కెరూబులు సెరూబులు ప్రక్కనే ఉన్నా..॥2॥

మానవుడినే నీవు సృష్టించావు..

ఆదాముతోనే ఐక్యత పొందావు.. (2)

॥ఎంతో గొప్ప॥

2. ధర్మశాస్త్ర జ్ఞానులు ఎందరు ఉన్నా.. నీతిమంతులే నిన్ను వెదకినా.. ॥2॥

విద్యలేని పామరలకు బయలుపడ్డావు..

సామాన్యులనే నీవు ఎన్నుకున్నావు.. (2)

॥ఎంతో గొప్ప॥

3. బైబిలు పండితులు ఎందరు ఉన్నా.. బిషప్పులు పాస్టర్ల డిగ్రీలున్నా.. ॥2॥

చిన్నమందకే నీవు బయలుపడ్డావు..

సామాన్యులనే నీవు ఎన్నుకున్నావు.. (2)

॥ఎంతో గొప్ప॥

# 18. నిజమైన సొలొమోను

నిజమైన సొలొమోను వచ్చియున్నాడు..
తండ్రి యొక్క వాహనము ఎక్కి వచ్చెను.. (2)
రాజులకు రాజుగా రారాజు వచ్చెను.. నీతిగల నా రాజు వచ్చియున్నాడు..॥2॥
హల్లెలూయా హల్లెలూయా.. హల్లెలూయా హల్లెలూయా..
॥నిజమైన॥

1. నిజమైన సొలొమోను పట్టాభిషేకం.. 2004లో జరిగియుండెను.. ॥2॥
అత్యున్నత సంఘము బాకాను ఊదగా.. నా రాజు చిరంజీవి అని చెప్పెను..॥2॥
॥హల్లెలూయా॥ ॥నిజమైన॥

2. మరోసారి ఈ మార్గం గుండా నేను.. ప్రయాణించెదనని చెప్పియున్నాడు..॥2॥
ఇండియను ప్రధాని వస్త్రములు.. ధరించి సొలొమోను వచ్చియున్నాడు..॥2॥
॥హల్లెలూయా॥ ॥నిజమైన॥

3. తలపైన తెల్లని పాగాను పెట్టుకొని.. న్యాయాధిపతిగా వచ్చియున్నాడు..॥2॥
మేఘము ధరించి వచ్చియున్నాడు.. తలరాయిగా దిగి వచ్చెను.. ॥2॥
॥హల్లెలూయా॥ ॥నిజమైన॥

4. తూర్పున పుట్టిన నక్షత్రముగా.. వాడియైన రెక్కలతో వచ్చియున్నాడు.. ॥2॥
సంహార దూతగా వచ్చియున్నాడు.. రెండవ ముగింపు చేసియున్నాడు..॥2॥
॥హల్లెలూయా॥ ॥నిజమైన॥

5. సాబినో కాన్యన్ ఖడ్గము.. క్రీస్తు థామస్ చేతికి ఇవ్వబడెను.. ॥2॥
యెహోవా యొక్క ఖడ్గము.. క్రీస్తు థామస్ ఖడ్గముగా మారియున్నది..॥2॥
॥హల్లెలూయా॥ ॥నిజమైన॥

## 12. మేం బోధించే బోధ

మేం బోధించే బోధ.. అపొస్తుల బోధ
మేం నిలిచియున్న పునాది.. అపొస్తుల పునాది (2)
మా బోధయే సత్యమైన బోధ..
మా బోధ విననివారికి అరుణోదయమే లేదు.. (2)
॥మేం బోధించే॥

1. తండ్రుల యొక్క హృదయాలను పిల్లల వైపు త్రిప్పిన బోధ.. ॥2॥
ఆ బోధయే ఆది అపొస్తలుల బోధ.. ॥2॥
సృష్టికర్త దేవుడే మానవునిగా దిగి వచ్చెను..
రక్త మాంసములతో మన మధ్యలో నివసించెను.. (2)
ఈ బోధ వినని వారికి అరుణోదయమే లేదు.. ॥2॥
॥మేం బోధించే॥

2. పిల్లల యొక్క హృదయాలను తండ్రుల వైపు త్రిప్పిన బోధ.. ॥2॥
ఆ బోధయే మరొక అపొస్తలులు బోధ ॥2॥
సృష్టికర్త దేవుడే మానవునిగా దిగి వచ్చెను..
రక్త మాంసములతో మన మధ్యలో నివసించెను.. (2)
ఈ బోధ వినని వారికి అరుణోదయమే లేదు.. ॥2॥
॥మేం బోధించే॥

3. యేసు యొక్క ప్రత్యక్షత మొదటి సువార్తగా ఉండెను.. ॥2॥
ఆ సువార్తే ఆది అపొస్తలులకిచ్చెను.. ॥2॥
యేసు క్రీస్తు ప్రత్యక్షత చివరి సువార్తగా ఉండెను..
ఈ చివరి సువార్తే మరొక అపొస్తలులకిచ్చెను.. (2)
వీరి బోధ వినని వారికి అరుణోదయమే లేదు..
॥మేం బోధించే॥

# ౨౦. పరలోక పెండ్లి కుమారుడు

పరలోక పెండ్లి కుమారుడు వచ్చెను..
భూలోక పెండ్లి కుమార్తెను కలిసెను.. (2)
వారిరువురూ పెండ్లి విందుకు సిద్ధము ॥2॥
ఆమె ఇప్పుడు ఆయనగా మారియున్నది ॥2॥
॥పరలోక॥

1. నీ యొక్క స్వరములే.. నిజమైన స్వరములు
ఆ స్వరములే వధువు వినియున్నది.. (2)
ఆమె యొక్క దివిటీలో నూనెను నింపెను..
పెండ్లి కుమారుని కలువ బయలుదేరెను.. (2)
॥పరలోక॥

2. సాయంకాల సమయంలో.. నీ స్వరములే
పెండ్లి కుమార్తెను సిద్ధము చేసెను.. (2)
రెండవ రాకడ మెదటి భాగం జరిగియున్నది..
ఆత్మీయ కన్నుల వారు చూసియున్నారు.. (2)
॥పరలోక॥

3. అర్ధరాత్రి సమయంలో.. నీ స్వరములే
ఎత్తబడుటలో వధువును తీసుకువెళ్ళెను.. (2)
రెండవ రాకడ రెండవ భాగం జరిగియున్నదీ..
ఆత్మీయ కన్నుల వారు వెళ్ళియున్నారు.. (2)
॥పరలోక॥

4. వెయ్యేండ్ల పరిపాలనలో నీవే వచ్చి..
పెండ్లికుమార్తెతో కలిసి పరిపాలించెదవు.. (2)

రెండవ రాకడ మూడవ భాగం త్వరలో జరుగును..
కాలము, నిత్యము ఒకటిగ మారును.. (2)

॥పరలోక॥

## 21. ప్రత్యేక తరగతి ప్రజలము

ప్రత్యేక తరగతి ప్రజలము మేము
ఏర్పరచబడిన.. వారము (2)
లోకానికి మేము ఉప్పైయున్నాము..
ఈ లోకానికి మేము వెలుగైయున్నాము.. (2)

॥ప్రత్యేక॥

1. దావీదు యొక్క సంతతి మేము..
దేవుని వంటి వారము మేము.. (2)
నీతిమంతుల సభలో ఉన్నాము..
మేము యుక్త కాలములో పంపబడ్డాము.. (2)

॥ప్రత్యేక॥

2. షేబ దేశపు రాణీలం మేము..
దేవునికి విలువైన బహుమతినిచ్చాము.. (2)
పిరమిడ్‌లో మా స్థానాన్ని చూశాము..
మేము పరిశుద్ధ గ్రంథంలో మా పేరు చూశాము.. (2)

॥ప్రత్యేక॥

3. బలమైన ఆహారం తినువారము మేము
ఈ ఘడియ యొక్క బోధకులైయున్నాము.. (2)
ముగ్గురు యోధులు మా కోసం వచ్చారు..
వారి రక్తాన్ని పానర్పణముగా ఇచ్చారు.. (2)

॥ప్రత్యేక॥

## 22. నా గళమెత్తి నే పాడనా

నా గళమెత్తి నే పాడనా.. నా దేవుడు గొప్పవాడని..
నా చేతులెత్తి స్తుతియించనా.. నా దేవుడు పరిశుద్ధుడని.. (2)
నా హృదయంతో ఆరాధించనా.. ఆరాధనకు పాత్రుడని.. ॥2॥

॥నా గళమెత్తి॥

1. సంఘశాఖల నుండి మమ్మును వేరు పరిచావు..
దేవుని మర్మాలు బయలుపరిచావు.. (2)
చిన్నమందగా మమ్మును రూపుదిద్దావు..
దేవునికే.. ఒక సాక్షిగా చేశావు.. (2)

॥నా గళమెత్తి॥

2. షరుతులు లేని నిబంధన మాకు ఇచ్చావు..
చర్మపు తెరలన్నీ బయలుపరచావు.. (2)
అత్యున్నత సంఘముగా మమ్మును మార్చావు..
లోక రాజ్యాలన్నీ క్రీస్తు రాజ్యం చేశావు.. (2)

॥నా గళమెత్తి॥

3. క్రీస్తు లోనే ప్రభువు దాగియున్నాడని..
క్రీస్తు ప్రభువు ఏకమైయున్నారని.. (2)
ఏడవ దూత బూర ఊదినప్పుడు..
దేవుని మర్మం సమాప్తి చేశావు.. (2)

॥నా గళమెత్తి॥

# 23. పరిశుద్ధులు కాళ్ళు తుడుచు

పరిశుద్ధులు కాళ్ళు తుడుచు చాప వలెనైనా..
నా దేవుని సంఘములో నేను ఉందును..
ఎడమ కాలి చిటికెనేలి వెంట్రుకగానైనా..
క్రీస్తు శరీరాన చోటు నాకు చాలును.. 4(2)
సీయోనను మాటలో.. చిన్న పొల్లుగానైనా..
వధువు అన్న పదములో.. ఒక ఒత్తుగానైనా.. (2)
ఉంటే నాకు చాలును.. నేను ఉంటే నాకు చాలును... ॥2॥
॥పరిశుద్ధులు॥

1. ఏడొందల మందిలోని 1,2 వందలలో..
స్వల్పముగా అల్పునిగా ఉన్నా లేకున్నా.. (2)
వారి వెనుక ఉంటే చాలును.. నేను వారి వెనుకైనా ఉంటే చాలును.. ॥2॥
పరిపూర్ణులైన నా సహోదరుల.. బుద్ధిమంతులైన నా ప్రశస్త సోదరుల ॥2॥
తరువాత నేనుంటే చాలును.. వారి తరగతిలో ఉంటే చాలును.. ॥2॥
॥పరిశుద్ధులు॥

2. ఏడొందల మందిలోని 3, 4 వందలలో..
సూక్ష్మమైన సాక్షిగా నేనున్నా లేకున్నా... (2)
వారి వెనుక ఉంటే చాలును.. నేను వారివెనుకైనా ఉంటే చాలును.. ॥2॥
చురుకైన స్త్రీలైన నా సహోదరీల.. జ్ఞానవంతురాళ్ళైన నా అక్క చెల్లెళ్ళ ॥2॥
తరువాత నేనుంటే చాలును... వారి తరగతిలో ఉంటే చాలును.... ॥2॥
॥పరిశుద్ధులు॥

3. ఏడొందల మందిలోని 5, 6 వందలలో..
ఏదో ఓ మూల నేను ఉన్నా లేకున్నా... (2)

వారి వెనుక ఉంటే చాలును.. నేను వారి వెనుకైనా ఉంటే చాలును... ॥2॥
దేవుని ఏర్పాటు ఉన్న నా చిన్న బిడ్డల.. పరలోకపు సైన్యమైన నా పసిపాపల॥2॥
తరువాత నేనుంటే చాలును... వారి తరగతిలో ఉంటే చాలును... ॥2॥

॥పరిశుద్ధులు॥

4. ఏడొందల మందిలోని 7వ వందలో..
చివరి 7 మందిలోని 7వవానిగైనా.. (2)
చిట్టచివరనున్నా చాలును.. కట్టకడపట నేనున్నా చాలును.. ॥2॥
నీతిమంతులజాబితాలో చేర్చబడినవానిగా గొర్రెపిల్లజీవగ్రంథంలో ఆఖరి గొర్రెగా॥2॥
నేను పిలువబడితే చాలును... నేను కూడా పిలువబడితే చాలును.... ॥2॥

॥పరిశుద్ధులు॥

# 24. దేవుడైన మెస్సీయా

దేవుడైన మెస్సీయా.. మానవుడగు మెస్సీయా..
చివరి దినపు మెస్సీయమ్మా నీవేనయ్యా..
నిజ దేవుడు నీవయా.. నిజ భక్తుడు నీవయా..
నిజ సంఘము సైతము నీవేనయ్యా.. 4(2)
సమస్తమును నింపుచున్న సర్వాంతర్యామి..
సరియైన విశ్వాసుల హృదయాంతర్గామి.. (2)
॥దేవుడైన మెస్సీయా॥

1. యూదుని రూపాన.. యెరూషలేమున.. సిలువ మోసి అలసినది నీవే కదా..
ఆత్మ రూపాన.. దమస్కు దారిన..పౌలును దర్శించినది నీవే కదా.. (2)
యేసు ఎన్ని అద్భుతాలు చేసి చూపినా..
ఆది సంఘమెన్ని శ్రమలు గెలచి నిలిచినా.. (2)
ఆ లోపల ఉన్నాత్మ నీవే కదా.. నా.. బ్రెన్‌హామా.. ॥2॥
॥సమస్తమును॥ ॥దేవుడైన మెస్సీయా॥

2. అన్యుని దేహాన.. అమెరికాలోన.. మర్మాలను తెరచినది నీవే కదా..
రెండవ స్వారీన.. ఇండియాలోన.. చేవ్రాతను చదివినది నీవే కదా.. (2)
పడమరలో ఆరు ముద్రలే చెప్పినా..
తూర్పుకొచ్చి 7 వ ముద్ర గుట్టు విప్పినా.. (2)
ఆ దిక్కున ఈ దిక్కున నీవే కదా.. నా.. బ్రెన్‌హామా.. ॥2॥
॥సమస్తమును॥ ॥దేవుడైన మెస్సీయా॥

3. జన సంద్రాన.. వాక్య వలను విసిరిన.. జ్ఞానము గల జాలరివి నీవే కదా..
చేత చిక్కిన.. చిరు చేపలను.. ఆదరించు తల్లి చేప నీవే కదా.. (2)
నీ పిల్లల పక్షమున ప్రార్థించినా..
ప్రార్థనలకు ప్రతిఫలము దయచేసినా.. (2)

కుమారులలో జ్యేష్ఠుడైన నీవే కదా.. నా బ్రెన్‌హామా.. ॥2॥

॥సమస్తమును॥ ॥దేవుడైన మెస్సీయా॥

4. ఆదియందున.. జలములపైన.. అల్లాడుచు ఉన్నాత్మ నీవే కదా..

అంతమందు నీ.. జనములలోన.. కదలాడుచు ఉన్నాత్మ నీవే కదా.. (2)

ఏదెనులో ఆదామున దాగియుండిన..

ఈ దినమున వధువులోన ఒదిగియుండిన.. (2)

అల్ఫాయు ఓమెగయు నీవే కదా.. నా బ్రెన్‌హామా.. ॥2॥

॥సమస్తమును॥ ॥దేవుడైన మెస్సీయా॥

## 25. తేజో నక్షత్రమా

తేజో నక్షత్రమా.. ఓహో ఓ పాత ఘటసర్పమా.. ॥2॥
నీ రంగు తెలిసిందిరా.. ఇంకా నీ పొంగు ముగిసిందిరా.. ॥2॥
నీ బలమూ నా బలమూ తేల్చేసుకుందాం రారా సాతానా..
కోరస్ - వస్తే చస్తావు సాతానా..
నాలో ఉన్నవాడు నిన్ను మించినవాడు ఎదిరించు సాతానా..
కోరస్ - ఎదురొస్తే మరణిస్తావు సాతానా..
॥తేజో నక్షత్రమా॥

1. వెలుగు దూతలాగ వస్తావా.. వాక్యము వంకర చేస్తావా.. ॥2॥
పాలను నీళ్లను వేరు చేయునట్టి రాజ హంస రీతిగా...
సద్బోధ దుర్బోధ కనిపెట్టి నిను కొట్టు ఖడ్గము నేనేరా.. (2)
నీ ముసుగు లాగేసి నీ గుట్టు బయటేసి పంపుతాను నిన్ను పాతాళము..
వాక్యమే సత్యము.. ॥2॥
॥తేజో నక్షత్రమా॥

2. దేవుడు ఔనంటే కాదంటావా.. కాదు కాదంటుంటే ఔనంటావా.. ॥2॥
గాలికి ఊగేటి రెల్లు కాదు నేను స్థిరమైన బండనురా..
పాలు త్రాగే పసి గుంపు కాదు నాది జ్యేష్ఠుల సంఘమురా.. (2)
వాక్య పరీక్షతో నిన్ను ఓడించేసి తరిమేటి విశ్వాస యోధులము..
॥వాక్యమే॥ ॥తేజో నక్షత్రమా॥

3. గొప్పల కోసం ఊగిస్తావా.. ఉన్నత స్థానముకై ఊరిస్తావా.. ॥2॥
యేసయ్య ఏ నాడో మా కాళ్ళు కడిగేసి తల పొగరు దించాడురా..
అన్నీ తానైయుండి అణిగుండడం నేర్పి మా స్థాయి పెంచాడురా.. (2)
నీ తుచ్ఛ తంత్రాలు ఆనాడే పాతేసి ఆయనతో మేమే లేచియున్నాము..
॥వాక్యమే॥ ॥తేజో నక్షత్రమా॥

4. పడుచువారి తలపు చెరిపెదవా.. మోహాల ఎరవేసి పిలిచెదవా..  ॥2॥
ఆరక అడవిని ఆరగించునట్టి కారు చిచ్చు తీరుగా..
నా యవ్వనస్థులు అభిషేక తైలంతో మండేటి దివిటీలురా..  (2)
నిలువెల్లా కాల్చేసి నీ తలపై కాలేసి త్రొక్కుతారు నిన్ను ఖచ్చితము..
॥వాక్యమే॥ ॥తేజో నక్షత్రమా॥

5. గద్దింపు చేదండీ వద్దంటావా.. చెలికానిపై చేదు రప్పిస్తావా..  ॥2॥
ఆత్మల్ని ఆర్పేటి ద్వేషాల్ని రోషాల్ని జయించియున్నామురా..
ఆవేశమందున్న నరమాత్రులేమన్నా శవమల్లే విన్నామురా...  (2)
కయీనులా మేము దుర్బీజులము కాము క్రీస్తు రక్తంలోంచి పుట్టియున్నాము..
॥వాక్యమే॥ ॥తేజో నక్షత్రమా॥

6. దేవుని అనుమతి తెచ్చెదవా.. వ్యాధులు బాధలు ఇచ్చెదవా..  ॥2॥
ఆ దైవ శక్తితో శత్రువును చెండాడు తర్ఫీదు పొందానురా..
నా తండ్రి చెప్పాడు నీ జుట్టు ఈనాడు నా చేతిలో ఉందిరా..  (2)
నను ముట్టినావంటే నీకు మూడినట్టే ముమ్మాటికీ ఇది నిశ్చయము..
॥వాక్యమే॥ ॥తేజో నక్షత్రమా॥

7. ఆకాశంలో హాయిగా పడుకున్నావా.. కాలుపై కాలేసి కూర్చున్నావా..  ॥2॥
పడుకున్న సింహాన్ని మేల్కొల్పి చీల్చేటి శూరులము వచ్చామురా..
గర్జించు సింహాన్ని గజగజలాడించు యూదా సింహాలమురా..  (2)
పట్టు వదలం మేము నిను మట్టు బెట్టంగ మాటు వేసిన వేట గాళ్ళము..
॥వాక్యమే॥ ॥తేజో నక్షత్రమా॥

## 26. స్తుతియించుదాము

స్తుతియించుదాము.. కొనియాడుదాము.. ఆరాధించుదాము..
స్పందించుదాము.. పంచుకుందాము.. మనము శిలలం కాము..
జయించుదాము.. జీవించుదాము.. లోబడియుందాము..
సాధన చేద్దాము.. సాధించుదాము.. పసి పిల్లలము కాము.. 4(2)
పాత రాతి గుండె.. కరిగి.. మాంసపు గుండెగా మారిందిగా.. ॥2॥
॥స్తుతియించుదాము॥

1. తప్పెట తాళాలు పట్టెదవో.. చేతుల్తో చప్పట్లు కొట్టెదవో..
కాలితో నేలను తట్టెదవో.. గాలితో ఈలలు గొట్టెదవో.. (2)
జీవము లేని బండలాగుండకు దేవుని స్తుతియించక..
జీవం లేని బండలాగా ఉండకు దేవుని స్తుతియించక..
రెండు చెవులతోటి వినవస్తివో.. ఒక చెవిని లోకంలో వదిలొస్తివో..
ఆకలితో ఆత్మను కలవొస్తివో.. ఆచారమల్లేనే భావిస్తివో.. 2(2)
నీ అంతరంగంలో నువ్వే తొంగి చూడు ఆత్మనారనివ్వక.. ॥2॥
॥పాత॥ ॥స్తుతియించుదాము॥

2. ఆమేన్ అంటూ నోరు తెరచెదవో.. అరచెయ్యి పైకెత్తి అరచెదవో..
కంటి నుండి నీరు విడిచెదవో.. కళ్ళు మూసి పరవశించెదవో.. (2)
జీవము లేని బండలాగుండకు దేవుని స్తుతియించక.. ॥జీవం॥
ఆత్రం నీ కన్నుల్లో మెదిపెదవో.. ఆవలించి కన్ను మలిపెదవో..
సమయం నేడేనంటూ త్వరపడుదువో.. సమయాన్ని నెడుతూ గడిపెదవో..(2)
నీ అంతరంగంలో నువ్వే తొంగిచూడు ఆత్మ నారనివ్వక.. ॥2॥
॥పాత॥ ॥స్తుతియించుదాము॥

3. గొంతెత్తి అల్లెలూయా అందువో.. ఆనందంతో గొంతు వణికింతువో..
నర్తించే నాలుకతో కీర్తింతువో.. నరముల్లో పులకింత కలిగింతువో.. (2)
జీవము లేని బండలాగుండకు దేవుని స్తుతియించక.. ॥జీవం॥
ఊపిరంతా పెట్టి పాడుదువో.. ఊరకే అటు ఇటు ఊగెదవో..
ఆత్మలో నాట్యము ఆడుదువో.. యాంత్రికంగా ఒళ్ళు ఊపెదవో.. (2)
నీ అంతరంగంలో నువ్వే తొంగి చూడు ఆత్మనారనివ్వక.. ॥2॥
॥పాత॥ ॥స్తుతియించుదాము॥

# 27. ఉత్తర దిక్కున బాకా నాదం

ఉత్తర దిక్కున బాకా నాదం భయపడుమా.. ప్రపంచమా..
తూర్పున పుట్టిన క్రూర పక్షి ధ్వని ఉత్తర దిక్కున గ్రహించుమా.. (2)
ఉత్తర దిక్కుననే..
ఉత్తర దిక్కున జాలిలేని ఒక జనము జనించెను క్రైస్తవమా..
ఉత్తర దిక్కున సభా పర్వతము కొలువు దీరెనని గ్రహించుమా.. (2)
॥ఉత్తర॥

1. ఉత్తర ఆకాశం.. తెచ్చును వేకువ నక్షత్రం..
ఆ.. తారతో సహగమనం.. ఓడకు సాగరాన మార్గం..
నీ జీవ నావ కోసం.. క్రీస్తే ఉత్తర నక్షత్రం..
ఆ.. దేవుని సావాసం.. జీవుడు నడిచే సన్మార్గం.. 4(2)
BRANHAM.. బ్రెన్హాం ఆయన నామం.. ॥2॥
ఆ నామముతో నడుచువారిదే సంతోషాల తీరం.. ॥సంతో॥
॥ఉత్తర॥

2. ఉత్తరార్ధ గోళం.. అద్భుత అయస్కాంత క్షేత్రం..
ఆ.. దిక్కుతో సాంగత్యం.. చేయును దిక్సూచి యంత్రం..
నీ దిశ నిర్దేశం.. చేసే మహా అయస్కాంతం..
ఆత్మీయ ధృవ నక్షత్రం.. క్రీస్తే కోరెను నీ స్నేహం.. 4(2)
BRANHAM.. బ్రెన్హామ్ ఆయన నామం.. ॥2॥
ఆయన వైపుకు తిరుగనివారికి దిక్కులేదని అర్థం.. ॥దిక్కు॥
॥ఉత్తర॥

3. ఉత్తర భూమి ధృవం.. ఉన్నత ఆకర్షణ కేంద్రం..
ఆ.. దిక్కును తల ఎత్తి.. చూచును ప్రపంచ చిత్రపటం..
సాంబ్రాణి బోళం.. పొందిన తూరుపు నక్షత్రం..

పశ్చిమ ప్రపంచాన్ని చుట్టి.. తలరాయై వచ్చెను సత్యం.. 4(2)

BRANHAM.. బ్రెన్‌హామ్ ఆయన నామం.. ॥2॥

వాక్యమనే.. ఉత్తర దిశయై తూర్పుకు వచ్చెను నీకోసం.. ॥తూర్పు॥

॥ఉత్తర॥

4. ఉత్తర ముఖద్వారం.. కోరెను దుష్టుల సంహారం..

ఆ.. గవిని దాటు సైన్యం.. దాల్చెను హతము చేయు ఖడ్గం..

పరిశుద్ధాత్మ చిహ్నం.. నేడు నీ ప్రాణాధారం..

ఆ.. ముద్ర లేక లేదే.. నీకు ఏ ఉత్తర వాదం.. 4(2)

BRANHAM.. బ్రెన్‌హామ్ ఆయన నామం.. ॥2॥

ఆ నామం నీ గమ్యమైతే ఆ గురుతు పొందును లలాటం.. ॥గురుతు॥

॥ఉత్తర॥

5. రెండు రెట్లు జీవం.. పంచెను నీతి సూర్య కిరణం..

కనుకే రెండంతల సారం.. పొందెను దేవుని వ్యవసాయం..

యూదుల యేసయ్య.. తూర్పున ఉదయ కాంతి తేజం..

పడమట అన్యుల మెస్సీయ.. సాయంకాల కాంతి పుంజం.. 4(2)

ఆ వెలుగే.. ఈ వెలుగే ఈ నాల్గవ జామున కలిగె.. ॥2॥

బ్రెన్‌హామ్ దేవుని పేరు ధరించి పగటి చుక్కలై వెలిగె.. ॥పగటి॥

॥ఉత్తర॥

# 28. నాలో నీ ఆత్మ ఉందని

నాలో నీ ఆత్మ ఉందని.. దేవా..
నరులు నమ్మనీ.. నమ్మకపోనీ.. ॥2॥ ॥నాలో॥
నీ ఆత్మ కాదా.. నాలో కదలాడుచూ
మురికినంతా మలినమంతా కడిగేసినది..
నీ ఆత్మ కాదా.. నా లోపల మండుచూ
మష్టునంతా మకిలినంతా మసి చేసినది.. 4(2)
నీ ఆత్మ కాదా.. నాలో నివసించుచూ
లోకంలోని పాపం చూసి మూల్గుచున్నదీ.. మూల్గుచున్నదీ..
॥నాలో॥

1. క్రీస్తు శ్రమలనందున దేవా.. ఏదైనా కొదువగుంటే దేవా..
అది నాకే ఇవ్వయా నా దేవా.. ॥2॥
నా స్నేహితులు.. నా ప్రాణప్రియులు..
శ్రమ నొందుట చూడలేను నా దేవా.. ॥2॥
నాలో ఉన్న నీ ఆత్మ చూడలేదయా..
॥నాలో॥

2. నీ సంఘమునందున దేవా.. నాశనము తప్పదంటే దేవా..
అది నాకే రానివ్వు నా దేవా.. ॥2॥
నా సోదరులు.. నా సోదరీలు..
నశియించుట చూడలేను నా దేవా.. ॥2॥
నాలో ఉన్న నీ ఆత్మ చూడలేదయా..
॥నాలో॥

3. నీ ధాన్యపు గాదెలోన దేవా.. అట్టడుగు గింజ ఏదో దేవా..
ఆ స్థానం నాకే ఇవ్వు నా దేవా.. ॥2॥

నీ రక్త బిందువులు.. నీ ఆత్మ సంబంధులు..
వెనుకబడుట చూడలేను నా దేవా.. ॥2॥
నాలో ఉన్న నీ ఆత్మ చూడలేదయా..

॥నాలో॥

4. నా ఆది బంధువొకరు దేవా.. విడువబడే స్థితి వస్తే దేవా..
వారి బదులు నన్నే వదులు నా దేవా.. ॥2॥
నీ పేరిటి ప్రజలు.. నువు పిలిచిన జనులు..
ఒకరొరిగినా ఓర్వలేను నా దేవా.. ॥2॥
నాలో ఉన్న నీ ప్రేమ ఓర్వలేదయా..

॥నాలో॥

# ౨౨. తండ్రీ నీ కుమారుడు

తండ్రీ నీ కుమారుడు నీకో కానుక..
ఇవ్వాలని ఆశించి ఆలోచించగా.. (2)
మంచిదేదీ లేదయా ఈ.. మన్నుపైన..
మిన్నయైనదేమీ లేదు ఆ.. మిన్నులోన.. (2)

॥తండ్రీ॥

1. దశమ భాగం తెచ్చి.. ధనమెంతో ఇచ్చి..
నీ మందిరమందు నిధులు నిండజేసినా..
సంపదంతా సంఘముకై ఖర్చు చేసినా.. 3(2)
దేవుడంటే భిక్షగాడు కాడన్నావు.. నీతిలేని వారి సొమ్ము వద్దన్నావు.. ॥2॥
అందుకే.. ముందుగా.. ॥2॥ అర్హతను పొందగా..
అన్నిటికన్నా.. అతి విలువ కలిగిన..
నీ సృష్టియందున మహా అద్భుతమైన
నా జన్మను.. ఆసాంతము.. చేసియుంటిని నీ సొంతము..
చేసియుంటిని.. నీకే సొంతము..

॥తండ్రీ॥

2. ప్రాణాయాసం తోటి.. ఉపవాసం చేసి..
గోనె కట్టి బూడిదలో కూర్చుండినా..
మోకరించి మోకాళ్ళు మొద్దుబారినా.. 3(2)
పెదవి చివరి ప్రార్ధనలు వ్యర్ధమన్నావు..
మారుమనసు లేని మొరలు విననన్నావు.. (2)
అందుకే.. ముందుగా.. ॥2॥ అర్హతను పొందగా..
జీవులలోన.. ఎంతో జ్ఞానమొందిన.. నీ దృష్టి యందున సర్వ శ్రేష్ఠం అయిన

॥నా జన్మను॥ ॥తండ్రీ॥

3. కృతులనెన్నో కూర్చి.. స్తుతి కీర్తన చేసి..

గొంతు  పగులునంతవరకు ఆలపించినా..

బలిపీఠం వెనుక నిలిచి బోధించినా.. 3(2)

గాడిదకైనా నోరిచ్చే దేవుడనన్నావు.. అహంకారమణచుటకే దీనుడవైనావు..॥2॥

అందుకే.. ముందుగా.. ॥2॥ అర్హతను పొందగా..

మనుషులలోన.. మహా కృపను పొందిన.. యుగములలోనే అతి ఉన్నతమైన..

॥నా జన్మను॥ ॥తండ్రీ॥

## ౩౦. ఉత్తరపు పటాలము

ఉత్తరపు పటాలము వచ్చుచున్నదీ..
శత్రువును కాళ్ళ క్రింద త్రొక్కుచున్నదీ.. ॥2॥
త్రొక్కుకుంటూ త్వరపడుతూ వచ్చుచున్నదీ.. 3(2)
వచ్చుచున్నవారిలో వెనుక అడుగు వేయువాడు
ఒక్కడైన లేడు ఇదే వధువు సంఘము..
నాగటిపై చేయి పెట్టి వెనుక తట్టు చూచువాడు..
ఒక్కడైనా కానరాని వధువు సంఘము.. 4(2)

॥ఉత్తరపు॥

1. శాఖల ప్రాకారం కూల్చే పరాక్రమం పోరాడే విక్రమం గలవారు..
అత్మీయ కట్టడం యెరూషలేం పట్టణం నెహెమ్యాతో నిర్మాణం చేయుచున్నారు..
అదురు లేక బెదురు లేక ఎదురు నిలుచు ఎవరు లేక
ఏలీయా సైన్యమై ఎదుగుచున్నారు..
శేషించిన మందకై సీయోను కొండపై
హెచ్చరిక నాదము చేయుచున్నారు.. 6(2)
ఆత్మల రక్షణకు ఆఖరి క్షణం.. గొర్రెపిల్ల సింహంగా మారే తరుణం... ॥2॥
వచ్చుచున్నది.. వచ్చేయున్నది.. ॥2॥

॥ఉత్తరపు॥

2. భూమి నుండి ఆకాశం అంటుచున్న ఆకారం ఆదిత్యుని ఆద్యోతం గలవారు..
ఆది ముందు విన్నట్టి ఆ స్వరాన్ని పసిగట్టి ఆత్మీయ మరపు నుండి మేల్కొన్నారు..
తడబడని అడుగులతో వడియైన పరుగులతో
నిజదేవుని అడుగు జాడ కనుగొన్నారు..
నరునిలోని దేవునితో పెనుగులాడి ప్రయాసతో
దేవుడయ్యే దీవెనలు పొందియున్నారు.. 6(2)

రాజ్యం రారాజు వైపు తిరిగిన సమయం.. రాజ పుత్రులే రాజ్యమేలే కాలం..॥2॥
వచ్చుచున్నదీ.. వచ్చేయున్నదీ.. ॥2॥

॥ఉత్తరపు॥

3. ప్రవచనాల సారంశం పలుకబడిన సందేశం ఏకపరచు ఏకమనసు గలవారు..
ప్రపంచాన్ని గమనిస్తూ ప్రభుత్వాల్ని పరికిస్తూ పరలోక ప్రయాణము చేయుచున్నారు
గతకాల చరితలో మితిమీరిన అక్రమం
ఈ తరమును తరుముట చూస్తున్నారు..
పాపాల లోకంలో ప్రాణభయ శోకంలో
ఉండవద్దు రండి అని పిలుచుచున్నారు.. 6(2)
పెండ్లి విందు కోసమై తుది ఆహ్వానం.. వెయ్యేండ్ల పాలనకు పిలిచే శబ్దం..॥2॥
వచ్చుచున్నది.. వచ్చేయున్నదీ.. ॥2॥

॥ఉత్తరపు॥

# 31. శక్తి హీనమైన ఒక

శక్తి హీనమైన ఒక భక్తి మార్గము..
వాక్య బలం చూపలేని వట్టి వేషము.. (2)
సర్వశక్తిమంతునికి అసహ్యకరం..
బలము గల దేవునికి జుగుప్సాకరం.. (2)

1. వివేకముతో.. దేవుని వెదకే.. విశ్వాసులు గలరేమో అని దేవుడు ఆశతో॥2॥
నీవంక చూసెను.. నా వైపు చూసెను.. ॥2॥
తల వాల్చగ చిన్న.. స్థలము కొరకు వెదికెను..
అతి చిన్న మందలో.. అధికం ఆశించెను.. (2)
ఆ స్థలము నేను కాను నేను కానని..
నాకింకా కొదువ ఉంది కొరత ఉందని.. (2)
ప్రభు సన్నిధి నుండి పారిపోవ ప్రయత్నించకు..
చూచుచున్న దేవుని కనుగప్పాలని చూడకు.. (2)
నీ హృదయం మండనీ.. ॥ఆర్పివేయకు..॥ ॥2॥

॥శక్తి॥

2. నా పిల్లలూ.. నా పోలికని.. ముఖంపైన ఉమ్మినా ఓర్చుకుంటారని.. ॥2॥
చెప్పుకునే పరలోక తండ్రి ముఖం చూడు.. ॥2॥
నువ్వు నమ్ముకున్న.. తండ్రి ముఖము చూడు..
నిన్నే నమ్ముచున్న.. తండ్రి ముఖము చూడు.. (2)
ఆ ముఖము కరుణ విడచి ఎర్రబారితే..
ఆ కళ్ళలో జాలి తొలగి జ్వాల రగిలితే.. (2)
నిన్ను నోట నుండి ఉమ్మివేయనుద్దేశించునో..

గాడాంధకారం నీకోసం నిర్దేశించునో..                (2)

నిన్ను చేసినందుకు ॥సంతాపించునో..॥                ॥2॥

॥శక్తి॥

3. తరములలోన.. మరుగైయున్న.. గూఢమైన సంగతుల వారసుడా రమ్మని..॥2॥

కాలపు తెర చీల్చుకుని నిన్ను కనుగొని..                ॥2॥

త్వరలో ఆ సమయము.. వస్తోందొస్తోందని..

కాలము చివర.. తనే నీ కోసం కాచుకుని..                (2)

నిన్ను కలుసుకున్నాడు మహా దేవుడు..

నిన్నే కమ్మన్నాడు.. తన కుమారుడు..                (2)

ఆయననే ఉండనీ.. నీలోపల నీవుండకు..

ఆయనే జీవించనీ.. నీకై నువు జీవించకు..                (2)

జీవాత్మను పరమాత్మతో ॥పెనవేసుకో..॥                ॥2॥

॥శక్తి॥

# 32. పదం సాగుతూ

పదం సాగుతూ.. మెలిక తిరుగుతూ.. ప్రవహించే పాటలతో ఆరాధన
జన పదం కదులుతూ.. కదం తొక్కుతూ.. సైన్యమైన సంఘములో ఆరాధన(2)
నీ పాటలలో మాకు వాటా వేసిన.. నీ సంఘములో మమ్ము భాగం చేసిన..॥2॥
దేవా దేవా ఆరాధన.. దేవా దేవా ఆ..ఆ..ఆరాధన ॥2॥
॥పదం॥

1. నీ మాటను పాటగా.. నీ వాక్యం తేటగా..
తలిదండ్రీ గురువుగా.. నేర్పించే దైవమా.. ॥2॥ ॥నీ మాటను॥
నిత్యత్వపు కుమారుల ఆరాధన.. నిత్య నామమందు నిజ ఆరాధన.. ॥2॥
నరములు పగిలి చెమట నెత్తురయ్యేలా.. మధనపడిన దైవమా ఆరాధన.. ఆరాధన..
కృపగల దేవా మహా దయగల దేవా.. అంతులేని ప్రేమకే ఆరాధన.. ఆరాధన..(2)
ఆదరించు దైవమా.. ఆరాధన.. నా ఆశ్రయమా.. ఆ..ఆ..ఆరాధన ॥2॥
॥పదం॥

2. నీ స్వంత జనులుగా.. పరలోక ఘనులుగా..
మమ్ము పైకి లేపగా.. దిగిపోయిన దైవమా.. ॥2॥ ॥నీ స్వంత॥ ॥నిత్య॥
నగ్నత్వంతో.. సిగ్గు కప్పుకోలేక.. అల్లాడిన దైవమా ఆరాధన.. ఆరాధన..
కరుణామయుడా.. నీ కనికరానికే.. అవధి లేని ప్రేమకే ఆరాధన.. ఆరాధన..(2)
ప్రాణానికే ప్రాణమా.. ఆరాధన.. నా జీవపు జీవమా.. ఆ..ఆ..ఆరాధన..॥2॥
॥పదం॥

3. నీ బాహుబలముగా.. నీ బలికి ఫలముగా..
మేమే నీ సొత్తుగా.. ముద్రించిన దైవమా.. ॥2॥ ॥నీ బాహు॥ ॥నిత్య॥
బాల్యములోనే.. బ్రతుకు బహు భారముతో.. భరియించిన బంధమా.. ఆరాధన..
ఆరాధన..

మాదేవుడవై.. నేడు బహు దూషణలు.. భరిస్తోన్న బ్రెన్‌హోమా ఆరాధన..
ఆరాధన.. (2)
ఓర్చుకొనే ప్రేమకే.. ఆరాధన.. దీర్ఘశాంత మూర్తికే ఆరాధన.. ॥2॥
॥పదం॥

4. నీ బ్రతుకే బాటగా.. మేం మరణం దాటగా..
జీవమునకు ఊటగా.. జీవించిన దైవమా.. ॥2॥ ॥నీ బ్రతుకే॥ ॥నిత్య॥
ఉపవాసం ముగిసినా.. సగం ఆకలితో.. శుష్కించిన దేహమా ఆరాధన..ఆరాధన..
మా స్నేహముకై.. శ్రమల సహవాసమునే.. ప్రేమించిన ప్రేమకే ఆరాధన ..
ఆరాధన.. (2)
ముందు నడుచు దీపమా.. ఆరాధన.. వెనుక వచ్చు ధైర్యమా.. ఆరాధన..॥2॥
॥పదం॥

## 33. మారురూపాన రారాజు వచ్చే

మారురూపాన.. రారాజు వచ్చే.. పాడుదాము రండీ హోసన్నా.. హోసన్నా
పాడుదాం రండి హోసన్నా.. హోసన్నా..
గాడిద పిల్లపై. దీనుడై వచ్చే.. పాడుదాము రండీ హోసన్నా.. హోసన్నా
పాడుదాం రండి హోసన్నా.. హోసన్నా.. 4(2)
దావీదునకు వేరు చిగురా జయము అని..
అన్యజనములనేలే వాడా జయము అని..
సర్వోన్నత స్థలములలో జయము అని..
సర్వోన్నత సంఘం ద్వారా జయము అని.. 4(2)

॥మారురూపాన॥

1. మత్తయి సువార్తలో.. 21:9లో రాజుగ వచ్చెనుగా.. ప్రభు యేసు క్రీస్తు..
23లో..చివరి వచనములో.. ప్రవచనమిచ్చెనుగా.. ప్రభు యేసు మనకు..(2)
ప్రభువు పేరిట వచ్చినవాడు స్తుతింపబడునుగాకని..
మరలా మీరు చెప్పే వరకు నన్ను చూడనే చూడరని.. (2)
యేసు చెప్పిన మాటలు మేము గుర్తు చేసుకుంటున్నాము..
ఆ లేఖనము మా వినికిడిలో నెరవేరుట గుర్తించాము.. (2)
కనుకే మళ్ళీ చెబుతున్నాము.. ప్రభువు పేరిట వచ్చిన బ్రెన్‌హాం స్తుతింపబడుగాక
మరలా కేకలు వేస్తున్నాము..
అన్యుల రాజై వచ్చిన యూదుల రాజుకు హోసన్నా.. 3(2)

॥మారురూపాన॥

2. యోహాను ఏడులో.. పదిహేడో వచనములో..
విని బోధించెనుగా.. ప్రభు యేసు క్రీస్తు..
16వ అధ్యాయంలో.. 13 మొదలుకొని..
ప్రవచనమిచ్చెనుగా.. ప్రభు యేసు మనకు.. 4(2)

సర్వసత్యమును మీకిచ్చుటకు సత్యస్వరూపియగు ఆత్మ..
విన్నవాటినే బోధించుటకు ఒక దేహముతో వచ్చునని.. (2)
యేసు మాటలో మర్మాలను మా మనోనేత్రమున కన్నాము..
మరలా వాక్యము శరీరమగుట మా కన్నులతో చూశాము.. (2)
నిదానించి మేం కనుగొన్నాము..
సర్వసత్యమును తెచ్చిన బ్రెన్‌హాం స్తుతింపబడుగాక

॥మరలా॥ ॥మారురూపాన॥

3. దేవుడు మానవుడై.. భూమికి వచ్చెనని..
పేతురు చెప్పినదే.. యేసు యొక్క ప్రత్యక్షత..
నరుడే దేవుడయ్యి.. పరిపాలించునని..
బ్రెన్‌హాం చెప్పినదే.. యేసు క్రీస్తు యొక్క ప్రత్యక్షత.. 4(2)
ప్రకటక గ్రంథం 1:1 లో యేసు క్రీస్తు పొందిన ప్రత్యక్షత..
ప్రకటించుటకు యేసు క్రీస్తే బ్రెన్‌హాంగా వచ్చుట మా ధన్యత.. (2)
గూఢార్థములు గొప్ప సంగతులు కృప వల్ల గ్రహించుకున్నాము..
ఆది సంఘము సహింపలేని బయలుపాటును పొందాము.. (2)
చెవి గలవారై వినియున్నాము..
చెవులకు సున్నతి చేసిన బ్రెన్‌హాం స్తుతింపబడుగాక

॥మరలా॥ ॥మారురూపాన॥

# 34. నాలుగవ పరిశుద్ధుడు

నాలుగవ పరిశుద్ధుడు నీవేలే.. నాలుగవ పరిపూర్ణుడు నీవేలే.. ॥2॥
యేసు క్రీస్తు తరువాత, బ్రెన్‌హాం క్రీస్తు తరువాత
థామస్ క్రీస్తు తరువాత, క్రీస్తు జాతికి చెందిన..
రక్షణకు తరువాత, విమోచన తరువాత
నాలుగవ సంఖ్యలో విడుదలను పొందిన.. 4(2)
॥నాలుగవ॥

1. నీ నడకను పరిశీలన చేసుకొనగా..
వాక్యపు సంగీత లయ తప్పుట లేదా..
లేఖనాల వెలుతురులో వెతికి చూడగా..
మనసు మీద మరక ఏది దొరకలేదా.. 4(2)
అయితే నువ్వే తండ్రి వలె పరిశుద్ధుడు అయితే నువ్వే క్రీస్తు వలె పరిపూర్ణుడు॥2॥
॥థామస్ క్రీస్తు॥ ॥నాలుగవ॥

2. అంతరింద్రియములను శోధించగా..
ఏ దురాలోచన కనరాలేదా..
ప్రవర్తన పరీక్షించి చూసుకొనగా..
అపవిత్రత ఆనవాలే లేదా.. 4(2)
॥అయితే॥ ॥థామస్ క్రీస్తు॥ ॥నాలుగవ॥

3. అన్యదేవతలను చూపు ఆభరణాలు..
అలంకరణలు నీకు అసహ్యమేనా..
అన్యజనుల స్నేహంలో అల్లరి మాటలు..
పలుకుటయూ వినుటయూ వెక్కసమేనా.. 4(2)
॥అయితే॥ ॥థామస్ క్రీస్తు॥ ॥నాలుగవ॥

4. నీకున్నవాటిలో తోటివారికి..

శ్రేష్టమైనదిచ్చుటయే నీకు ఇష్టమా..
అన్నింటిలో దేవాది దేవునికి..
ప్రధమ స్థానమిచ్చుటయే సంతోషమా.. 4(2)

॥అయితే॥ ॥థామస్ క్రీస్తు॥ ॥నాలుగవ॥

5. నీ భార్య భర్త కన్నా పిల్లల కన్నా..
నీ సంఘము నీకెంతో మిన్న ఆయెనా..
నీ కుటుంబంలోని అందరి కన్నా..
నీకై నీవే చివరి వ్యక్తివాయెనా.. 4(2)

॥అయితే॥ ॥థామస్ క్రీస్తు॥ ॥నాలుగవ॥

6. నీతో ఆరాధించే చిన్నా పెద్దైనా..
అల్పులుగా భావించుట నీకు దూరమా..
వారిలోన తొంభైతొమ్మిది కొరతలు ఉన్నా..
మంచి గుణము వెదకుటయే ఆనందమా.. 4(2)

॥అయితే॥ ॥థామస్ క్రీస్తు॥ ॥నాలుగవ॥

7. విశ్వాసంలో వెనుకబడినవారికై..
గుండెలలో మోయలేని భారముండెనా..
నా దేవా నా వారిని కాపాడంటూ..
ఆ భారం కన్నీరై కారుచుండెనా.. ॥అయితే॥ ॥థామస్ క్రీస్తు॥ ॥నాలుగవ॥ 4(2)

# 35. అంత్యకాల వర్తమాన

అంత్యకాల వర్తమాన వి..శ్వా..సీ.. బ్రెన్‌హామును ప్రవక్తగా నమ్మే విశ్వాసీ..
అంత్యకాల వర్తమాన వి..శ్వా..సీ.. బ్రెన్‌హామును క్రీస్తుగా నమ్మని అవిశ్వాసీ..(2)
తన సేవతో క్రీస్తునని నిరూపించక.. ఎచట తప్పిపోయెను గొప్ప ప్రవక్త..
యూదా గోత్రపు సింహం ఆయనే గనుక..
ముద్రలను విప్పుటకు పొందె అర్హత.. 3(2)

॥అంత్యకాల॥

1. తల్లిదండ్రులు కన్నవాడు విలియం బ్రెన్‌హామని..
పాపియైన మానవుడు క్రీస్తు ఎలా అవునని.. (2)
పసి పాపలా.. నీవు ప్రశ్నించెదవే.. పరిశుద్ధ గ్రంథము పరిశీలించవే.. ॥2॥
శరీరేచ్ఛ వలన గాని మనుష్యేచ్ఛ వలన గాని పుట్టినట్లు కాదు కదా నిజ క్రైస్తవుడు
యోహాను 1:13 చూడు..
యేసు క్రీస్తు రక్తంతో ప్రతి పాపం నుండియూ..
పవిత్రుడైనాడు కదా నిజ క్రైస్తవుడు..
మొదటి యోహాను 1:7 చూడు.. 5(2)
జన్మత: బ్రెన్‌హాంలో పాపం ఉన్నా.. రక్షణతో క్రొత్త జన్మ పొందనట్టైన.. ॥2॥
యేసు సిలువ మరణము వ్యర్థమాయెనా.. యేసు రక్తము శక్తి హీనమాయెనా..॥2॥

॥అంత్యకాల॥

2. రక్త బంధువే మనను విడిపించాలి అని..
ఆ బంధువు యేసే గాని బ్రెన్‌హాము కాడని.. (2)
సంఘశాఖ ఆత్మతో ఆలోచిస్తావే.. బంధువంటే ఏమిటని ఆలోచించవే.. ॥2॥
ఆదాము రక్తంతో సంబంధం ఉన్నవాడే మానవులకు కాగలడు నిజ బంధువుడు..
యేసులోన ఆ రక్తం లేదు చూడు..
కన్య మరియ అండమైనా ఏ మానవ కణమైనా..

పంచుకొని పుట్టలేదు యేసు దేవుడు..
"**ఎందుకు**" లో 59 పేరా చూడు.. 5(2)
కన్యక ద్వారా నాడు వచ్చిన జన్మ.. బంధువైన క్రీస్తును ఉత్పత్తి చేసినా.. ॥2॥
ఆ సంగతి చూడలేని ఓ అన్నా.. "**ఎడము**" అనే సందేశం చదువుమన్నా..॥2॥
॥అంత్యకాల॥

3. బ్రెన్‌హామను మనిషిలోకి క్రీస్తు వచ్చినాడని..
బ్రెన్‌హామను మనుష్యుడే ఆ క్రీస్తు కాదని.. (2)
అస్థవ్యస్థమైన బోధ అల్లుచున్నావే.. క్రీస్తనగా ఏమిటని ఎరుగకున్నావే.. ॥2॥
పరిశుద్ధ మానవుడు పరలోకపు దేవుడు ఒక్కటి అయితేనే కదా అభిషిక్తుడు..
యెషయా 42:1 చూడు..
యేసు లోన ఉన్నట్లే తండ్రి నాలో ఉండెనని..
బ్రెన్‌హామే స్వయముగా చెప్పియున్నాడు..
"**ముద్రల**"పై 47 ప్రశ్న చూడు.. 5(2)
బ్రెన్‌హాంలో మనలాగే మలినం ఉన్నా.. యేసు రక్తధార దాన్ని కడగలేకున్న..॥2॥
కల్వరిపై క్రీస్తు బలి వృధా ఆయెనా.. జంతుబలికి యేసు బలికి తేడా లేదనా..॥2॥
॥అంత్యకాల॥

4. యేసు క్రీస్తు ఏనాడు పెండ్లాడలేదని..
బ్రెన్‌హాంకు పెండ్లియై పిల్లలు ఉన్నారని.. (2)
అభ్యంతరపడి నీవు పడిపోయావే.. అడ్డుబండ తగిలి తొట్రిల్లుచున్నావే.. ॥2॥
సర్వవిషయాలలో మనవంటి శోధనలు అనుభవించి జయించాలి మన యాజకుడు
హెబ్రీ 4:15 చూడు..
ఈ గొప్ప నాటకాన తండ్రి పాత్ర బంధు పాత్ర
నటించానని బ్రెన్‌హాం చెప్పియున్నాడు..
"**చెరలో ఉన్నాత్మలు**" సందేశం చూడు.. 5(2)

ఆ బ్రెన్‌హాం పాత్ర నీకర్థం కాకున్నా.. క్రియలు చూసి క్రీస్తు అని నమ్మినట్లైన..॥2॥
క్రియలనైన నమ్ముడని యేసు చెప్పిన..సత్య వాక్యము నీకు అసత్యమేనా.. ॥2॥

॥అంత్యకాల॥

5. ఈ దినపు ఏలియా విలియం బ్రెన్‌హామని..
ముందు దూతయేగాని క్రీస్తయితే కాదని.. (2)
పైపై సందేశంతో వాదిస్తావే.. లోతైన వర్తమానం వదిలేస్తావే ॥2॥
ఈ దినపు ఏలియా ప్రభు యేసు క్రీస్తని.. స్పష్టముగా బ్రెన్‌హామే చెప్పియున్నాడు..
**"65-11-27"** టేపు చూడు..
తూర్పులోని కుమారుడే పడమరకు వచ్చెనని..
"**యెహోవా యీరే**"లో సాక్ష్యమిచ్చాడు..
జెకర్యా 14:7 చూడు.. 5(2)
మహా దేవుడైన క్రీస్తు బ్రెన్‌హాంలోన.. యేసులోని పరిపూర్ణత కనిపిస్తున్నా..॥2॥
పరిసయ్యుల వలె హృదయం కఠినమాయెనా..
శాస్త్రుల గ్రుడ్డితనం నిన్ను మొత్తెనా.. ॥2॥

॥అంత్యకాల॥

6. ప్రకటనలో ఏడో దూత మా బ్రెన్‌హామేనని..
ఏడో దూత పలికినాడు మర్మం ఇక లేదని.. (2)
మతశాఖల ముందు గొప్ప చెప్పుకుంటావే.. యేసు క్రొత్త పేరడిగితే తప్పుకుంటావే.. ॥2॥
జయముపొందు వానికి మరుగైన మర్మమిచ్చి తన క్రొత్తపేరునిచ్చె యేసు దేవుడు..
ప్రకటన 3:12 చూడు..
బ్రెన్‌హామను నామమే నిత్యమైన సూచనగా..
పర్వతమున చూపెనుగా పరిశుద్ధాత్ముడు..
"**ఖాళీలో నిలుచుట**" సందేశం చూడు.. 5(2)

అబ్రాముకు తన పేరులో సగమునిచ్చిన..అబ్రామును అబ్రహాముగా మార్చిన..॥2॥
తండ్రి పేరు బ్రెన్‌హాం గాక ఇంకేదన్నా..అది ఏదో మాకు కూడా చెప్పండన్నా..॥2॥
॥అంత్యకాల॥

7. వివేచన చేయుట మెస్సీయా సూచన..
నీ వ్యాధి ఫలానా నిను గూర్చి ఫలానా.. (2)
అని బ్రెన్‌హాం చెబుతుంటే ఆమేన్ అంటావే.. అటు తిరిగి బ్రెన్‌హాం వట్టి సేవకుడంటావే.. ॥2॥
యేసే మెస్సీయఅని శిష్యులెలా నమ్మిరని మన బ్రెన్‌హాం వివరించి చూపియున్నాడు
సువార్తల్లో ఆ సూచన ఉంది చూడు..
రెండు లక్షలకుపైగా హృదయ రహస్యాలను..
వెలికి తీసి మన బ్రెన్‌హాం చెప్పియున్నాడు..
**స్వస్థతా కూటముల** చరిత చూడు.. 5(2)
"**చితుక గొట్టబడిన సర్పం**" సందేశాన తనను క్రీస్తు అనరాదని అడ్డు చెప్పినా..॥2॥
వందలాది సందేశాల్లో రుజువులిచ్చిన బ్రెన్‌హామే క్రీస్తు అని గ్రహించుమన్నా..॥2॥
॥అంత్యకాల॥

## 36. ఎగురుచున్న పక్షిరాజు

ఎగురుచున్న పక్షిరాజు కాల సంఘమా..
ఎరను పట్టి బొబ్బరించు కొదమ సింగమా..
పరిగె ఏరబోవుచుంటే బ్రతుకు పండెనే..
పొలము యజమానుడొచ్చి నీతోడుండెనే.. 4(2)

॥ఎగురుచున్న॥

1. 6 యవల మానికలు నీ ఒడిలో నిండెనే..
ఏడో జీవాహారమై విమోచకుడు ఉండెనే.. (2)
కాలమనే తెరకావల నిత్యత్వమందున.. జగత్ప్రణాళిక చూసి జయధ్వనులతో..
హృదయమందు ఎంతో సంతోషం పొందిన..
ఉదయ నక్షత్రాల సమూదాయమా.. 3(2)
ఆకాశం మునుపు నువ్వు తిరిగిన చోటే..
అంతరిక్ష యాత్రలు నీకలవాటే.. (2)
చిన్న మందలోని చిన్న మంద.. ఏడో దూత ఎవ్వరో కనిపెట్టగా..
నీకు మాత్రమే ఏమి సంభవించెనో.. ఏమి సంభవించెనో.. (2)

॥ఎగురుచున్న॥

2. 6 రాతి బానలు నీ మధ్యనే ఉండెనే..
ఏడో రాతి బండ నుండి ఊట ఊరుచుండెనే.. (2)
నువ్వూ నీ దేవుడే నీతిమంతులు గనుక.. మీరు ఇద్దరే సర్వ శక్తిమంతులు..
మేఘం మేఘం కలిసి మెరుపు పుట్టినట్లుగా..
నువు దేవుని కలుసుకుంటే మహిమ పుట్టును.. 3(2)
బయలుపాటే నిన్ను వెదక బయలుదేరెనే..
ప్రత్యక్షత నీ దరికే పరుగులెత్తెనే.. (2)

॥చిన్న మంద॥  ఆగిపోక సాగిపోవ ఆశ పుట్టగా..

॥ నీకు మాత్రమే॥        ॥ఎగురుచున్న॥

3. 6 దూతల బూరలు ఊదబడుచున్నవే..

అవి ఏడో బూర శబ్దమే ఇచ్చుచున్నవే.. (2)

సీయోనా నీ నీతి సూర్యకాంతి రీతిన.. ప్రకాశించు వరకు ప్రభువు నిన్ను వదలడు..

సీయోనా నీ మాట నిప్పు కణిక తీరున..

ప్రజ్వలించునంత వరకు ఊరకుండడు.. 3(2)

నీ ముందరనే అగ్ని.. మండుచున్నదే..

నీ వెనుకనే మంట ..కాల్చుచున్నదే.. (2)

॥చిన్న మంద॥ రారాజు రూపమేదో గురుతు పట్టగా..

॥ నీకు మాత్రమే॥        ॥ఎగురుచున్న॥

4. 6 రొట్టె గంపలు బలమునిచ్చుచున్నవే..

అవి ఏడో పెద్ద గంప నుండి పొందుకున్నవే.. (2)

వ్రాయబడిన వాక్యమే నీకు ఒక రెక్కగా.. పలుకబడిన వాక్యమే మరో రెక్కగా..

భూమ్యాకర్షణను చీల్చుకొని వెళ్ళుమా..

చుక్కల లోకంలోకి చొచ్చుకెళ్ళుమా.. 3(2)

నీ చోటికి సంఘమా.. ఎగిరి వెళ్ళుమా..

నీ అంత:పురములో.. విందు చేయుమా.. (2)

॥చిన్న మంద॥ అర్ధరాత్రి వేకువలో అడుగు పెట్టగా..

॥ నీకు మాత్రమే॥        ॥ఎగురుచున్న॥

5. యెహోషువా రాతికి 7 కన్నులున్నవే..

6 కన్నులూ ఇప్పుడు కాపు కాయుచున్నవే.. (2)

నీ శృంగం విరిగిపోని ఇనుపదిగా చేయువరకు..నీ డెక్కలు ఇత్తడిగా మారేవరకూ..

నువు లేచి కళ్ళమును నలుగద్రొక్కేవరకూ..

నువే లేచి కళ్ళమును త్రొక్కేవరకూ.. 3(2)

దేవుడు నీ పక్షమున మౌనమవ్వడు..

నీ మీది ఆసక్తిని తొలగనివ్వడు.. (2)

॥చిన్నమంద॥ వదిలిపెట్టక నిన్ను పదును పెట్టగా..

॥ నీకు మాత్రమే॥ ॥ఎగురుచున్న॥

# 37. ఆదియందే నేనున్నా

ఆదియందే నేనున్నా.. నేనే దేవునియొద్ద ఉన్నా ॥2॥
నేనే దేవుడనైయున్నా.. నేనే వాక్యమును ॥2॥
॥ఆదియందే॥

1. యెషయా గ్రంథం 7 లోని కన్యక గర్భంలో
వాక్యం శరీరమాయెను నాడు యేసుని రూపంలో
యేసను క్రీస్తుకు ప్రధానమైన కన్యక గర్భంలో
వాక్యం శరీరమాయెను నేడు నా రూపంలో 4(2)
వాక్యం దేహం ధరియించి యేసుకులాగా నాలాగా ॥2॥
భూమి మీదనే తిరుగుతోంది నా సహోదరులలాగా
మచ్చ ముడత లేనట్టి నా సోదరీలలాగా (2) నా సోదరీలలాగా
॥ఆదియందే॥

2. ప్రకటన 12 లో ప్రసవించే స్త్రీ యొక్క గర్భంలో
వాక్యం శరీరమాయెను నాడు బ్రెన్‌హాం రూపంలో
క్రైస్తవ సంఘపు మాదిరియైన ఆ స్త్రీ గర్భంలో
వాక్యం శరీరరమాయెను నేడు నా రూపంలో 4(2)
వాక్యం దేహం ధరియించి బ్రెన్‌హాంలాగా నాలాగా ॥2॥
ప్రత్యక్షతనే పంచుతోంది నా సహోదరులలాగా
కల్మషమన్నది కానరాని నా సోదరీలలాగా (2) నా సోదరీలలాగా
॥ఆదియందే॥

3. యోహాను 16 లో వేదనపడు స్త్రీ గర్భంలో
వాక్యం శరీరమాయెను బ్రెన్‌హాం రెండవ రూపంలో
శ్రమల పురిటి నొప్పులు పొందిన సంఘము గర్భంలో

వాక్యం శరీరమాయెను నేడు నా రూపంలో 4(2)

వాక్యం దేహం ధరియించి థామస్ లాగా నాలాగా ॥2॥

భూమిని పరిపాలించనుంది నా సహోదరులలాగా

పోతపోసిన నీతివంటి నా సోదరీలలాగా (2) నా సోదరీలలాగా

॥ఆదియందే॥

# 38. పలురూపముల వాక్యము

పలు రూపముల వాక్యము లేనిదే వధువే లేదు..
పలుకబడిన వర్తమానమే ఆమెకు కలదు.. (2)
దైవ సంకల్పమేగాక.. స్వంత నిర్ణయం లేదింక..
సత్ప్రవర్తన ధరింపక.. సత్కార్యములను చూపదుగా..
క్రీస్తు బయలుపాటే.. చివరి వరకూ తోడుంటే.. ॥2॥
కాదేషులోని వాక్యపు ఊట.. చేర్చును ఆమెను రారాజు కోట.. రారాజు కోట
మూడు బైబిళ్ల మర్మాలతో.. పరిపూర్ణ ప్రత్యక్షతతో ॥2॥
॥పలు రూపముల॥

1. ఆకాశమునందు.. రాశి చక్రాన దేవుడు వ్రాసెను.. ఆమెకై తన రాకను
ఆ మేఘమునందు.. ధనుస్సు రూపాన దేవుడు చేసెను..ఆమెకై తన నిబంధన(2)
కన్యా రాశి.. సూచన చేసే.. కన్యక నుండే రక్షకుడొచ్చే
సింహ రాశి.. సూచన చేసే.. యూదా సింహం.. తీర్పుతో వచ్చె (2)
ప్రకృతే మన మొదటి బైబిలు.. ప్రకృతిలోనే ప్రవచనముండెను ॥2॥
॥మూడు బైబిళ్ళ॥ ॥పలు రూపముల॥

2. ఏడు కాలాలతో.. మరో ఎఫెసు కాలం జతచేయబడెను.. నిత్యత్వానికి వంతెనై
ఇక హనోకు నిర్మాణం.. ఆమెను సంపూర్ణం పరిపూర్ణ సంఘం.. ముక్కోణ ఆకారమై.. (2)
ప్రభువే కాదా.. మూలరాయి.. ప్రభువే కాదా.. ఆ తలరాయి
కాలంగుండా.. కదలివచ్చి.. సంఘం నిండా.. ధైర్యం నింపె (2)
పరిమిడ్ మనకు రెండో బైబిలు.. పిరమిడ్‌లో గూఢార్ధముండెను.. ॥2॥
॥మూడు బైబిళ్ళ॥ ॥పలు రూపముల॥

3. పదహారు వందల.. సంవత్సరాలలో దైవావేశముతో.. పుట్టియుండిన లేఖనము

చర్మపు చుట్టలలో.. చేతిలో వ్రాయబడి బహు దినాల వరకూ.. మంటికుండల్లో దాయబడి (2)

బహు దేశాల్లో.. బహు భాషల్లో.. ఒకటే భావం.. చూపించిన

నలభై మంది.. ప్రవక్తలు.. ఏకాత్మతో.. రచియించిన (2)

పరిశుద్ధ గ్రంథం మూడో బైబిలు.. అక్షరాలలో దేవుడుండెను ॥2॥

॥మూడు బైబిళ్ళ॥ ॥పలురూముల॥

## ౩౭. నీవు సొంత ప్రజలకు

నీవు సొంత ప్రజలకు.. దాచిపెట్టిన పేరును..
నీ సొంత జనులకు.. దాచియుంచిన పేరును.. (2)
బ్రెన్‌హోమా.. నేను మరువలేనయ్యా..
నా బ్రెన్‌హోమా.. నేను విడువలేనయ్యా.. (2)
అది నేను ఎన్నటికీ మరువలేనయ్యా..
అది నేను ఎన్నటికీ విడువలేనయ్యా.. (2)
॥నీవు॥
అది నేను ఎప్పటికీ వదలలేనయ్యా.. ఆ.. ॥2॥

1. ఆదాముకు నువ్వు దాచియుంచిన పేరును..
అబ్రహాముకు నువ్వు సగం పెట్టిన పేరును.. (2)
॥బ్రెన్‌హోమా॥ ॥నీవు॥
2. ఇస్సాకుకు నువ్వు మరుగైయుంచిన పేరును..
మనోహకు చెప్పనొల్లకాని పేరును.. (2)
॥బ్రెన్‌హోమా॥ ॥నీవు॥
3. యాకోబుకు నువ్వు బయలుపరచని పేరును..
మోషేకు నువ్వు తోడైయుంచిన పేరును.. (2)
॥బ్రెన్‌హోమా॥ ॥నీవు॥
4. థామస్‌గా నువ్వు ధరించుకున్న పేరును..
సీయోనుకు నువ్వు జయించి ఇచ్చిన పేరును.. (2)
॥బ్రెన్‌హోమా॥ ॥నీవు॥

## 40. యుగములలోన.. తరములలోన

యుగములలోన.. తరములలోన.. మరుగైయున్న మర్మములన్నీ
చిన్నమంద అయిన మనకు ఇచ్చెను..
చిన్న కూటమయిన మనలో ఉంచెను.. 3(2)

॥యుగములలోన॥

1. సంఘమైన మనలో పరిశుద్ధాత్మ ఉన్నాడు..
విశ్వాస కూటమిగా కూడియున్నాము.. (2)
అత్యున్నత అధికారాన్ని పొందియున్నాము..
అత్యున్నత సంఘములో ఉన్నాము.. (2)

॥యుగములలోన॥

2. విశ్వాసం నిలుపుటకు మాకు ఘడియ కావలెను..
ఆ ఘడియ ఇదియే అని నమ్ముచున్నాము.. (2)
ఎత్తబాటులో మేము ఉన్నాము..
ఎత్తబడు భాగ్యాన్ని మేమే పొందాము.. (2)

॥యుగములలోన॥

3. కాలము కేటాయించబడిన ఏ నరుడైనా..
తన కాలం దేవుని సేవకు వాడనట్టైతే.. (2)
అతడు అత్యంత నిర్లక్ష్యపరుడగును..
అతడేం చేసినా దేవునికయిష్టుడగును.. (2)

॥యుగములలోన॥

4. పిచ్చివాళ్లమన్నారు దుష్ట బోధ అన్నారు..
అబద్ధికులూ అని ముద్రలు వేశారు మమ్మును.. (2)
మా వాక్యం సత్యమనిపుడు చూసియున్నారు..
మేమే దేవుళ్లని తెలిసి చిన్నబోయారు.. (2)

॥యుగములలోన॥

# 41 . తన ప్రవర్తన అంతటిలో

తన ప్రవర్తన అంతటిలో.. నీతిని జరిగించువానిని..
తూర్పు నుండి లేపి పిలిచిన వారెవ్వరూ.. (2)

॥తన ప్రవర్తన॥

1. అతనికి జనములను అప్పగించియున్నావు..
భూరాజులను లోపరచియున్నావు..
తీర్పు తీర్చుటకై నియమించియున్నావు..
ఈ లోకమంత ఆయనను పూజింపవచ్చును.. 4(1)

॥తన ప్రవర్తన॥

2. వ్రాయబడని ముద్రలను తెరచియున్నావు..
ఏడు ఉరుముల మర్మములను బయలుపరచావు..
క్రొత్త నామము బ్రెన్‌హామని తెలిపియున్నావు..
సీయోనులోనికి మమ్మున్ నడిపించియున్నావు.. 4(1)

॥తన ప్రవర్తన॥

3. మూడవ ఈడ్పు నందు అతి పరిశుద్ధ స్థలములో..
పెండ్లికుమార్తెను నీవు నడిపించియున్నావు..
రోగము పాపము సమస్తమూ తీసివేశావు..
నీదు జీవవాక్యముతో మము నింపియున్నావు.. 4(1)

॥తన ప్రవర్తన॥

4. ఏడవ సంఘమైన లవొదికయ నుండి..
మమ్మును వేరు చేసి శుద్ధీకరించావు..
ఎత్తబడు విశ్వాసమిచ్చి రూపాంతరపరచావు..
వేరో ఎఫెసీ సంఘమును స్థాపించియున్నావు.. 4(1)

॥తన ప్రవర్తన॥

5. బలిష్టమైన దూత రెండవ భాగములో..

ఏడవ దూతవై క్రీస్తు థామస్‌గా..

నిత్య సువార్తను ఇచ్చి మమ్మును సిద్ధపరచి..

పరలోక రాజ్యము చేర్చుటకు మా కొరకై వచ్చావు.. 4(1)

॥తన ప్రవర్తన॥

6. నాటబడిన విత్తనము క్రీస్తు యేసు..

కోత కాలపు ప్రథమ ఫలం క్రీస్తు బ్రెన్‌హామ్..

కోత సమకూర్పు నందు ప్రథమ ఫలముగా..

క్రీస్తు థామసువలె మా ముందు వచ్చావు.. 4(1)

॥తన ప్రవర్తన॥

7. మొదటి ఆదాము సమయములో నీ మహిమను కోల్పోయి..

రోగము పాపము శాపం మా పైకి వచ్చెను..

ఈ కడపటి ఆదాము వలన కోల్పోయిన మహిమను..

మరలా పొంది మనము దేవునితో కలిసెదము.. 4(1)

॥తన ప్రవర్తన॥

## 42. శ్రీమంతుడా.. అద్వితీయుడా

శ్రీమంతుడా.. అద్వితీయుడా.. సర్వాధిపతియైన బ్రెన్‌హామ్ ప్రభువా..॥2॥
యుక్తకాలమందు.. ప్రత్యక్షమాయెను.. జ్ఞానమిచ్చి జీవమిచ్చెను.. ॥2॥
అల్పులైన మమ్మును ఆకాశముకెత్తుటలో..
ఆసక్తినిగలవాడవు.. ఆనందముగలవాడవు..

॥శ్రీమంతుడా॥

1. అంత్యకాలము కొరకు దానియేలుకు.. మరుగుచేసి ముద్రించబడెను.. ॥2॥
అంత్యకాలమందే.. మూడవ దానియేలు ముద్ర విప్పి బయలుపరచెను..॥2॥
పరిశుద్ధ దేవుని ఆత్మను కలిగి.. మర్మములను బోధించెను.. ॥2॥
స్తోత్రం.. స్తోత్రం.. బ్రెన్‌హాము దేవా.. కాలాతీతుడవు.. ॥2॥
ఆది, మధ్య, అంతం లేక నిరంతరం ఉన్నవాడవు..
యుగయుగములుగా.. తరతరములుగా.. మానవులను పిలుచువాడవు..

॥శ్రీమంతుడా॥

2. పగలు కాదు రాత్రి కాదు సాయంకాలము.. వెలుతురు కలిగియుండెను..॥2॥
యెరూషలేము నుండి తూర్పునకు పడమరకు జీవజలములు సాగెను.. ॥2॥
యెహెూవా ఒక్కడని ఆయన పేరొక్కటని ఈ దినమున తెలియబడెను.. ॥2॥

॥స్తోత్రం॥ ॥శ్రీమంతుడా॥

3. ఇశ్రాయేలు జనులందరు యోర్ధానును.. పాయలుగా చేసి దాటెను.. ॥2॥
సీయోను ఇప్పుడు మరణమైన.. యోర్ధానును చీల్చి దాటెను.. ॥2॥
ఈ దినము యొక్క నాయకుడైయున్న యెహెూషువ నడిపించెను.. ॥2॥

॥స్తోత్రం॥ ॥శ్రీమంతుడా॥

4. ప్రభువు యొక్క క్రీస్తు మన థామస్ క్రీస్తు.. సమాధిని గెలిచి లేచెను.. ॥2॥
ఆయన జీవమే నీలో.. నాలో.. వాక్యమును విశదపరచెను.. ॥2॥

పరిపూర్ణమైన మన విధేయత కొరకు.. ఆయన వేచియుండెను.. ॥2॥

॥స్తోత్రం॥ ॥శ్రీమంతుడా॥

5. పరిపూర్ణ మానవుని స్వరూపముగా.. తన వధువును స్థిరపరచెను.. ॥2॥

నిత్య గుడారముగా నిన్ను నన్ను చేసి.. తన శరీరముగా మార్చెను.. ॥2॥

మన యొక్క శిరస్సుగా ఆయనే.. వచ్చి లోకమును పాలించును.. ॥2॥

॥స్తోత్రం॥ ॥శ్రీమంతుడా॥

# 43. కనుగొంటివా నీ స్థానము

కనుగొంటివా.. నీ స్థానము..
గమనించియుంటివా.. నీ దినము.. (2)
సృష్టియావత్తూ నీ కొరకే నిరీక్షణ కలిగి వేచియున్నది.. ॥2॥
॥కనుగొంటివా॥

1. భూమి త్వరపడుచూ ఉన్నది.. ప్రభు పాలనకు సిద్ధపడుచున్నదీ.. ॥2॥
కాన్పు వేదన నొందినను ఆ దినమునకై కాచియున్నదీ.. ॥2॥
ఆది ఏదెన్ను స్మరించుకొనుచూ వేగిరపడుచున్నదీ..
దైవ కుమారులు పొందేటి మహిమతో నింపబడగోరుచున్నదీ.. ॥2॥
॥సృష్టియావత్తూ॥ ॥కనుగొంటివా॥

2. పక్షులు జీవులు జలరాశులునూ ప్రకృతి అంతయు చూచుచూ ఉన్నది..॥2॥
నక్షత్రములు రాలిననూ ఆ దినమునకై కాచియున్నదీ.. ॥2॥
శాపమునుండి విడుదల కొరకు త్వరపడుచూ ఉన్నదీ..
దైవ కుమారులు పొందేటి మహిమతో నింపబడకోరుచున్నదీ.. ॥2॥
॥సృష్టియావత్తూ॥ ॥కనుగొంటివా॥

3. అలంకరించుకున్న వధువును చూచి ఉత్సాహముతో గంతులేయుచున్నదీ..॥2॥
ఎన్ని బాధలనొందిననూ ఈ దినమునకై కాచియున్నదీ.. ॥2॥
మన పరిపూర్ణత పూర్తగువరకు కనిపెట్టుచూ ఉన్నదీ..
దైవ కుమారులు పొందేటి మహిమతో నింపబడగోరుచున్నదీ.. ॥2॥
॥సృష్టియావత్తూ॥ ॥కనుగొంటివా॥

## 44. నూతనమైన ప్రత్యక్షత

నూతనమైన ప్రత్యక్షత నిమిత్తం..
సమకూర్చు ప్రథమ ఫలమైన క్రీస్తు బ్రెన్‌హామును స్తుతించి..
కొనియాడెదమెపుడూ.. 3(2)
క్రొత్త ద్రాక్షారసము ద్వారా ఆత్మలో ఉత్తేజమునొంది..
హృదయములో సంతోషించెదము..

॥నూతనమైన॥

1. కానా పెండ్లిలో ద్రాక్షారసము కొదువైయుండెను..
ఆది సంఘముకు మాదిరైన మరియ నిన్నే కోరెను (2)
సమయము ఇంక రాలేదనుచు నా కొరకై.. వేచియుండి
ప్రత్యక్షతగల ఆరు రాతి బానలతో.. సమృద్ధిగ ఇచ్చితివి.. (2)

॥నూతనమైన॥

2. జీవజలముల ఊటవైన నిన్ను విడువనియ్యక..
బ్రద్దలై నీరు నిలువని తొట్ల నుండి తొలగించి (2)
కాదేషు బండవై.. నాకై నిలిచిన నీలో నుండి
ఉబికెడి స్వచ్ఛమైన జీవ జలములతో.. నా దప్పిక తీర్చితివి.. (2)

॥నూతనమైన॥

3. దేవుని మర్మము బోధించుటకు పౌలు ప్రవక్త చూచెను..
ఆది ఎఫెసు పాలు త్రాగే పిల్లలుగానే ఉండిరి (2)
యౌవనులైన వారమై.. యుక్తకాలపు జనులైనందుకు
బలమును కలిగించేటి ఆహారముతో.. మమ్ము తృప్తిపరచితివి.. (2)

॥నూతనమైన॥

4. పెండ్లి కుమార్తె తలంపులను ప్రభువే నూతన పరచెను..
సీయోను పర్వతము పై విందును ఆయన ఏర్పరచెన్.. (2)

ఉత్తమమైన వాటితో.. మూలుగు గలిగిన క్రొవ్విన వాటితో
మడ్డి మీది నిర్మల ద్రాక్షారసముతో.. ఆ విందును చేయును.. (2)

॥నూతనమైన॥

## 45. *The Bright and*

*The Bright and Morning Star*
*The root and the offspring of David*
*has appeared in Super church*
*In glory name of christ Branham* 4(2)

1. *The mighty angel of*
*the revelation 10 : 1 with Halo*
*has finished his ministry*
*Now he's living in the bride* 4(2)

2. *There's Gospel light in the East*
*and he is the angel coming with*
*Oscillating light to us*
*to take us with him to Heaven* 4(2)

3. *He is the real Adam*
*and he knows the way to Eden*
*We will change in an instant*
*And be in real Eden forever* 4(2)

॥ *The Bright* ॥

ద బ్రైట్ అండ్ ద మార్నింగ్ స్టార్
ద రూట్ అండ్ ద ఆఫ్‌స్ప్రింగ్ ఆఫ్ డేవిడ్
హాజ్ అపియర్డ్ ఇన్ సూపర్ చర్చ్
ఇన్ గ్లోరీ నేమ్ ఆఫ్ క్రైస్ట్ బ్రెన్‌హామ్ 4(2)

1. ద మైటీ ఏంజల్ ఆఫ్
ద రివలేషన్ 10 : 1 విత్ హాలో
హాజ్ ఫినిష్డ్ హిజ్ మినిస్ట్రీ
నౌ హీ ఈజ్ లివింగ్ ఇన్ ద బ్రైడ్ 4(2)

2. దేర్ ఈజ్ గోస్పెల్ లైట్ ఇన్ ద ఈస్ట్
అండ్ హి ఈజ్ ద ఏంజల్ కమింగ్ విత్
ఆస్సిలేటింగ్ లైట్ టు అజ్
టు టేక్ అజ్ విత్ హిమ్ టు హెవెన్ 4(2)

3. హి ఈజ్ ద రియల్ ఆడామ్
అండ్ హి నోస్ ద వే టు ఏడెన్
వీ విల్ చేంజ్ ఇన్ ఆన్ ఇన్స్టాంట్
అండ్ బి ఇన్ రియల్ ఏడెన్ ఫరెవర్ 4(2)

॥ ద బ్రైట్ ॥

## 46. నిన్న నేడు నిత్యము

నిన్న నేడు నిత్యము.. మారని మన స్నేహితుడు..
క్రీస్తు బ్రెన్‌హాం నామమున.. స్తుతించి సదా.. పాడెదమ్.. (2)
॥నిన్న నేడు॥

1. ఇదిగో.. ఆయన.. వచ్చుచున్నారు..
ఇకపై.. ఆయన.. ఆలస్యం చేయరు.. (2)
అహా హల్లెలూయా.. అహా హల్లెలూయా.. అహా ఆనందమానందమే.. ॥2॥
॥నిన్న నేడు॥

2. పెండ్లి కుమార్తె.. నీవు.. సిద్ధమా..
పెండ్లి కుమారునితో.. ఏకమగుటకు.. (2)
॥అహా॥ ॥నిన్న నేడు॥

3. కోత.. అంతయు.. పూర్తైయున్నదే..
ఈ లోక.. అంతము.. వచ్చియున్నదే.. (2)
॥అహా॥ ॥నిన్న నేడు॥

4. ఆర్భాటముగా.. పాడెదము..
ఆకాశం భూమిని.. కదిలించెదము.. (2)
॥అహా॥ ॥నిన్న నేడు॥

5. ముఖాముఖాగా.. ప్రభుని చూచెదం..
పెండ్లి విందులో.. సంతోషించెదం.. (2)
॥అహా॥ ॥నిన్న నేడు॥

6. మనము భూమికి.. తిరిగి వెళదాము..
ఆయనతో.. పరిపాలించెదం.. (2)
॥అహా॥ ॥నిన్న నేడు॥

## 47. ఇదిగో వస్తున్నారు

ఇదిగో.. వస్తున్నారు క్రీస్తు బ్రెన్‌హాం మహిమలో..
ఆర్భాటించెదము.. ఆనందించెదము.. (2)

॥ఇదిగో॥

1. పరిపాలించు.. అధిపతులు..
సామాన్య ప్రజల.. వరకును.. (2)
క్రీస్తు బ్రెన్‌హాం.. ప్రభువని..
అంగీకరించే.. సమయమిదే.. (2)

॥ఇదిగో॥

2. వధువైన.. మనమీద..
బంగారు నూనె అయిన.. పరిశుద్ధాత్మ (2)
పోయబడి.. సామర్థ్యమును...
పొందుకొనేటి.. సమయమిదే.. (2)

॥ఇదిగో॥

3. దైవజనులు.. అందరూ..
అగ్ని జ్వాలగా.. మారెదరు.. (2)
నింగి నేల... ఎడారిని..
అన్నియు కదిలించు సమయమిదే.. (2)

॥ఇదిగో॥

4. లాస్ ఏంజల్స్ పట్టణం.. మునుగును..
నీటి అడుగుకు.. వెళ్ళును.. (2)
అలలుగా.. క్రీస్తు నందు..
మృతులు లేచే.. సమయమిదే.. (2)

॥ఇదిగో॥

5. ఏలియా కాలంలో.. పైనుండి..
అగ్ని పడిన.. విధముగా.. (2)
ఈ దినమున.. భూమి పైన..
అగ్ని పడేటి.. సమయమిదే.. (2)

॥ఇదిగో॥

6. మనము పలుకు.. వాక్యమంతా..
నిజమని.. తెలియుటకు.. (2)
భూమి మీద.. జీవించు ప్రజలు..
గ్రహించుకొనే.. సమయమిదే.. (2)

॥ఇదిగో॥

## 48. క్రీస్తు బ్రెన్‌హాం వస్తున్నారు

క్రీస్తు బ్రెన్‌హాం వస్తున్నారు..
అనే అర్ధరాత్రి కేక ధ్వనియిస్తుంది
క్రీస్తు బ్రెన్‌హాము వస్తున్నారు.. 3(2)

॥క్రీస్తు బ్రెన్‌హాం॥

1. ఓ.. వధువా నీ.. దీపం..
నూనె కలిగి వత్తి.. సరిచేయబడినదై.. (2)
ఆరకుండ జ్వలించే.. దివిటీకి మాదిరై.. ॥2॥
మసకబారనివ్వక.. వెలుగునట్లు కాచుకో..

॥క్రీస్తు బ్రెన్‌హాం॥

2. దేవుని గొర్రెపిల్ల ఇదిగో..
అని పలికిన.. యోహాను చూపె యేసునే.. (2)
తలరాయి సంఘము కలిసెనన్న సంగతి.. ॥2॥
ప్రధాన.. దూత శబ్దం.. స్పష్టపరచుచున్నదే..
॥క్రీస్తు బ్రెన్‌హాం॥

3. చేతితో.. తీయబడని..
గొప్ప రాయి త్రోయబడిన రాయి ఈయనే.. (2)
వధియించిన మాదిరున్న గొరియ పిల్ల ఈయనే.. ॥2॥
ప్రభుల ప్రభు ఈయనే.. రారాజు ఈయనే..
॥క్రీస్తు బ్రెన్‌హాం॥

4. నిన్ను నీవు ఖాళీ చేసుకో..
వాక్యమనే.. ఓడలోకి వడిగా చేరుకో.. (2)
దేనిని కోల్పోయినా.. ఎత్తబాటు విడువకు.. ॥2॥
వాక్యపు.. వధువుగా.. మారిపో.. నీవు..
॥క్రీస్తు బ్రెన్‌హాం॥

## 49. లెమ్ము లెమ్ము సీయోనూ

లెమ్ము లెమ్ము.. సీయోనూ..
నీ సామర్థ్యమును నీవు ధరించుకొనీ... (2)
॥లెమ్ము॥

1. వాక్యముతో రూపొందించబడినదానా..
నా అధికారం పూర్తిగ పొందిన దానా.. (2)
ఇంకను నీవు ఆలోచిస్తావే.. మరుగు చోటును విడిచి బయలుదేరి రా.. ॥2॥
॥లెమ్ము॥

2. సమయమిదే.. ఇదిగో సమయమిదే..

లోకమును కదిలించు సమయమిదే.. (2)

నిద్రలోనుండి లేచిరా.. లోకమును నలుగగొట్ట బయలుదేరి రా.. ॥2॥

॥లెమ్ము॥

3. బలపరచు.. నిన్ను బలపరచు..

నీ బాహువునింకా.. బలపరచు.. (2)

ఖడ్గము చేతిలో తీసుకొని.. మరుగు చోటును.. విడిచి బయలుదేరి రా..॥2॥

॥లెమ్ము॥

4. జూబిలీ.. ఈరోజు ఊదాను..

విడుదల ఈరోజు ఇచ్చాను.. (2)

దాగియున్న సింహములారా.. గర్జిస్తూ సాగి.. బయటకు రండి.. ॥2॥

॥లెమ్ము॥

5. యోహానూ.. భయపడవద్దు..

పెండ్లి కుమార్తె.. భయపడవద్దు.. (2)

నాలో ఉన్నదంతా.. నీలో ఉంచాను.. నిన్ను కూడా నన్నులానే చూస్తున్నాను..॥2॥

॥లెమ్ము॥

6. ప్రభువు యొక్క రాజ్యము క్రీస్తుకును..

క్రీస్తు యొక్క రాజ్యము వధువుకును.. (2)

జనములు మీ.. పాదాల క్రింద.. రాజ్యములు.. మీ.. పాదాల క్రింద.. ॥2॥

॥లెమ్ము॥

# ౫౦. అవరోహణ క్రమము

అవరోహణ క్రమము జరుగుతున్నదీ..
సున్నా ఘడియ సమయము వచ్చుచున్నదీ..
క్షయమైన దేహము మారుతున్నదీ..
నిత్యమైన అక్షయతను పొందుచున్నదీ.. 4(2)
మహిమలో ప్రవేశించు పెండ్లి కుమార్తె..
నీ నడి కట్లు విప్పుకొని సిద్ధపడుమూ.. (2)

॥అవరోహణ॥

1. హనోకు నడిచెనూ మన ప్రభువుతో..
హనోకు జయించెను లోకాశలనూ.. (2)
హనోకు పొందెనూ.. నిత్యత్వమునూ.. ॥2॥

॥మహిమలో॥ ॥అవరోహణ॥

2. ఏలియా నడిచెను ప్రభు మార్గములో..
ఏలియా చేసెను ప్రభు కార్యములు.. (2)
ఏలియా పొందెను దేవుని రాజ్యము.. ॥2॥

॥మహిమలో॥ ॥అవరోహణ॥

3. చుట్టబడిన ప్రేమగా యేసు వచ్చెను..
బంధువుడగు విమోచకునిగా బ్రెన్‌హాం వచ్చెను.. (2)
సర్వములో సర్వముగా థామస్ వచ్చెను.. ॥2॥

॥మహిమలో॥ ॥అవరోహణ॥

# 51. నిను ప్రేమించేవారి

నిను ప్రేమించేవారి మేలు కొరకే
సమస్తమూ సమకూడి జరుగుచున్నవీ.. (2)
సీయోను నీతి సూర్యకాంతిలా మెరిసే..
రోజొకటుందని మాకు తెలిసేయున్నదీ.. (2)

॥నిను ప్రేమించేవారి॥

1. కష్టాలెన్నో ఎదురైనా.. నష్టమే వాటిల్లినా..
ఇష్టముతో సహియించనా.. నా బ్రెన్‌హోమా.. (2)

॥నిను ప్రేమించేవారి॥

2. శ్రమలే చుట్టు ముట్టినా.. అవరోధాలెదురైనా..
నీ మహిమే నా లక్ష్యమనీ.. నే పాడుకోనా.. (2)

॥నిను ప్రేమించేవారి॥

3. వ్యాధులే నను మొత్తినా.. ఆరోగ్యం పాడైనా..
అలుపెరుగక నీ పనిలోనే.. నే సాగిపోనా.. (2)

॥నిను ప్రేమించేవారి॥

4. బంధువులే వెలి వేసినా.. లోకమంతా కాదన్నా..
ఒంటరినెపుడూ కాదంటూ స్తుతి నీకే చేయనా.. (2)

॥నిను ప్రేమించేవారి॥

5. నిందలు నాపై మోపినా.. అవహేళణ పాలైనా..
సంతోషం నా స్వాస్థ్యమనీ.. ఆనందించనా. (2)

॥నిను ప్రేమించేవారి॥

## 52. ఆరాధన పాత్రుడా

ఆరాధన పాత్రుడా.. స్తుతికి పాత్రుడా..
దూతలందరి స్తుతులు పొందు స్తోత్రార్హుడా.. (2)
నా మట్టి పెదవులతో నిను కీర్తింప..
తేజస్సును విడచి ఇల దిగి వచ్చావా.. (2)

॥ఆరాధన పాత్రుడా॥

1. నీ సుందర మోముపై ఉమ్మి వేసినా..
మోయలేని భారం నీపై మోపినా..
నీ కాళ్ళ చేతులకు మేకుల కొట్టినా..
వస్త్రము తీసేసి అవమానపరచినా.. 4(2)
గాయల పాలైనా.. రక్తమే చిందినా.. ॥2॥
నను రక్షించుటకు.. ప్రాణమిచ్చినా..

॥ఆరాధన పాత్రుడా॥

2. చిరు ప్రాయము నుండే నలిగిపోయినా..
లోకమంతా నిన్ను చూసి గేలి చేసినా..
నీ వారిని కోల్పోయి మరణించగోరినా..
ఇష్టపడినదంతా నీకు దూరమే అయినా.. 4(2)
గాయాల పాలైనా.. ఎముకలే విరిగినా.. ॥2॥
నను విడిపించుటకు ప్రాణమిచ్చినా..

॥ఆరాధన పాత్రుడా॥

3. సొగసైన జీవితాన్ని త్యాగం చేసినా..
పిచ్చివాడవంటూ పరిహాసమొందినా..
వ్యాధులలో.. వేదనలో.. పోరాటాల్లో..
పేదవానిలాగా నువు జీవించావా.. 4(2)

గాయాల పాలైనా.. బాధ భరించినా.. ॥2॥
నీలా నను మార్చిన భాగ్యవంతుడా..

॥ఆరాధన పాత్రుడా॥

## 53. శ్రమలైనా సంతోషమే

శ్రమలైనా సంతోషమే నీ సన్నిధిలో..
కలతైనా ఐశ్వర్యమే నీ సేవలో..
వ్యాధయినా ఆనందమే.. నీ మార్గములో..
బాధయినా భాగ్యమే.. నీ పనిలో.. 4(2)

1. ఐగుప్తు ధనమంతటినీ.. వ్యర్ధముగా ఎంచెను మోషే..
నీ కొరకు నిందను మోస్తే.. భాగ్యమని ఎంచెను పౌలు.. (2)
వేదాంత.. విద్యను మరచి.. అనామకులు అయినారు..
స్వబుద్ధిని త్రోసివేసి.. నీకు ఖైదులైనారు.. (2)

॥శ్రమలైనా॥

2. సింహాల బోనుకైనా.. త్రోయబడెను దానియేలు..
అగ్ని గుండమెదురైనా.. లొంగలేదు హెబ్రీ పిల్లలు.. (2)
లోకానికి తలను వంచక.. నిన్నే సేవించారు..
మరణమైనా.. జీవమైనా.. నీ కొరకే అన్నారు.. (2)

॥శ్రమలైనా॥

3. మరణమే నీ చిత్తమైనా.. తల వంచెను యేసు క్రీస్తు..
దురద చెవులకింపైన బోధ.. చేయలేదు.. బ్రెన్‌హాం క్రీస్తు.. (2)

నీ చిత్తము నెరవేర్చుటకే.. ఇలలో జీవించారు..

జీవాన్ని పానార్పణంగా.. నీకే అర్పించారు.. (2)

॥శ్రమలైనా॥

4. లోకంలో గొప్ప పేరు.. కోరలేదు థామస్ క్రీస్తు..

యేసు లాగే.. బ్రెన్‌హాం లాగే దెయ్యమంటూ.. దూషణ పొంది.. (2)

బలహీనతలెదురైనా.. నిన్నే స్తుతియించారు..

అవయవాలే కోల్పోయినా.. సత్యముతో నిలిచారు.. (2)

॥శ్రమలైనా॥

# 54 . What a brighter

*What a brighter lighting day..*
*What a super shining day..* (2)
*That is the son rising day.. O..o..o..* ॥2॥
*S-O-N Son Rising Day* ॥2॥

Chorus : brighter lighting day
Oh super shining day 3(2) ॥*What a*॥

Chorus :
Get out from here Satan.. Now this Earth is mine..
Go to hell Oh Satan.. Now the Heaven is mine..

*1. Breaking the shackles of the grave*
*the real Adam was risen* ॥2॥

Chorus:
Branham is on his way our bridegroom is on the way
*The old serpent bowed his head*
*to the real son of man* ॥2॥

Chorus:
Branham is on his way our bridegroom is on the way

(॥*Breaking*॥*)4(1)*

*What a world wide miracle day*
*It's a world wide wonder day*

Chorus:
That is the Son rising day S-O-N Son rising day
*What a higher happy day*
*It's a joyful jolly day*

Chorus:
That is the Son rising day S-O-N Son rising day

(॥*What a world*॥*)4(1)* brighter (॥*What a*॥*)* ॥Get out॥

*2. Oh death where is your sting..*

*Human being has broken it..* ॥2॥

Chorus:

Branham is on his way our bridegroom is on the way

*Oh tomb where is your success*

*Human being has swallowed it* ॥2॥

Chorus:

Branham is on his way our bridegroom is on the way

(॥*Oh death*॥) *4(1)*

*What a good and glorious day*

*Saint Paul's sentence fulfilled day*

Chorus:

That is the Son rising day S-O-N Son rising day

*What a greater graceful day*

*Comfortable and peaceful day*

Chorus:

That is the Son rising day S-O-N Son rising day

(॥*What a good*॥)*4(1)* brighter (॥*What a*॥) ॥Get out॥

*3. Mortal has become immortal*

*The man Messiah acquired it* ॥2॥

Chorus:

Branham is on his way our bridegroom is on the way

*Perishable has become as eternal*

*It's the achievement of Lord God* ॥2॥

Chorus:

Branham is on his way our bridegroom is on the way

(॥*Mortal has*॥)

*What a blossomed Bible day*

*It is the blissful final day*

Chorus:

That is the Son rising day S-O-N Son rising day

*What a cleared scripture day*
*Wakened me to rapture day*

Chorus:

That is the Son rising day S-O-N Son rising day

(॥ *What a blossomed* ॥) *4(1)* brighter (॥ *What a* ॥) ॥Get out॥

వాట్ ఏ బ్రైటర్ లైటింగ్ డే..
వాట్ ఏ సూపర్ షైనింగ్ డే.. (2)
దట్ ఈజ్ ద సన్ రైజింగ్ డే.. ఓ..ఓ..ఓ.. ॥2॥
*S-O-N* సన్ రైజింగ్ డే ॥2॥

కోరస్: బ్రైటర్ లైటింగ్ డే
ఓ సూపర్ షైనింగ్ డే 3(2) ॥వాట్ ఏ ॥

కోరస్:

గెట్ ఔట్ ఫ్రం హియర్ సాటన్.. నౌ దిస్ ఎర్త్ ఈజ్ మైన్..
గో టు హెల్ ఓహ్ సాటన్.. నౌ ద హెవెన్ ఈజ్ మైన్..

1. బ్రేకింగ్ ద షాకిల్స్ ఆఫ్ ద గ్రేవ్
ద రియల్ ఆడామ్ వజ్ రైజెన్ ॥2॥

కోరస్:

బ్రెన్‌హాం ఈజ్ ఆన్ హిజ్ వే అవర్ బ్రైడ్ గ్రూమ్ ఈజ్ ఆన్ ద వే
ద ఓల్డ్ సర్పెంట్ బోవ్డ్ హిజ్ హెడ్
టు ద రియల్ సన్ ఆఫ్ మాన్ ॥2॥

కోరస్:

బ్రెన్‌హాం ఈజ్ ఆన్ హిజ్ వే అవర్ బ్రైడ్ గ్రూమ్ ఈజ్ ఆన్ ద వే

(॥ బ్రేకింగ్ ॥) 4(1)

వాట్ ఎ వల్డ్ వైడ్ మిరకిల్ డే
ఇట్స్ ఎ వల్డ్ వైడ్ వండర్ డే

కోరస్:

దట్ ఈజ్ ద సన్ రైజింగ్ డే S-O-N సన్ రైజింగ్ డే
వాట్ ఎ హైయర్ హాపీ డే
ఇట్స్ ఎ జోయ్‌ఫుల్ జోలీ డే

కోరస్:

దట్ ఈజ్ ద సన్ రైజింగ్ డే S-O-N సన్ రైజింగ్ డే
(॥ వాట్ ఎ వల్డ్ ॥) 4(1) బ్రైటర్ (॥ వాట్ ఎ ॥) ॥ గెట్ ఔట్ ॥

2. ఓ డెత్ వేర్ ఈజ్ యువర్ స్టింగ్
హ్యూమన్ బియింగ్ హాజ్ బ్రోకెన్ ఇట్ ॥2॥

కోరస్:

బ్రెన్‌హాం ఈజ్ ఆన్ ద వే అవర్ బ్రైడ్ గ్రూమ్ ఈజ్ ఆన్ ద వే
ఓహ్ టోంబ్ వేర్ ఈజ్ యువర్ సక్సెస్
హ్యూమన్ బియింగ్ హాజ్ స్వాలోడ్ ఇట్ ॥2॥

కోరస్:

బ్రెన్‌హాం ఈజ్ ఆన్ హిజ్ వే అవర్ బ్రైడ్ గ్రూమ్ ఈజ్ ఆన్ ద వే
(॥ ఓ డెత్ ॥) 4(1)

వాట్ ఎ గుడ్ అండ్ గ్లోరియస్ డే
సెయింట్ పాల్స్ సెంటెన్స్ ఫుల్‌ఫిల్డ్ డే

కోరస్:

దట్ ఈజ్ ద సన్ రైజింగ్ డే S-O-N సన్ రైజింగ్ డే
వాట్ ఎ గ్రేటర్ గ్రేస్‌ఫుల్ డే
కంఫర్టబుల్ అండ్ పీస్‌ఫుల్ డే

కోరస్:

దట్ ఈజ్ ద సన్ రైజింగ్ డే S-O-N సన్ రైజింగ్ డే

(॥ వాట్ ఎ గుడ్ ॥) 4(1) బ్రైటర్ (॥ వాట్ ఎ ॥) ॥ గెట్ ఔట్ ॥

3. మోర్టల్ హాజ్ బికమ్ ఇమ్మోర్టల్

ద మాన్ మెస్సీయా అక్వైర్డ్ ఇట్ ॥2॥

కోరస్:

బ్రెన్‌హాం ఈజ్ ఆన్ హిజ్ వే అవర్ బ్రైడ్ గ్రూమ్ ఈజ్ ఆన్ ద వే

పెరిషబుల్ హాజ్ బికమ్ యాజ్ ఎటర్నల్

ఇట్స్ ద అచీవ్‌మెంట్ ఆఫ్ లార్డ్ గాడ్ ॥2॥

కోరస్:

బ్రెన్‌హాం ఈజ్ ఆన్ హిజ్ వే అవర్ బ్రైడ్ గ్రూమ్ ఈజ్ ఆన్ ద వే

( ॥ మోర్టల్ హాజ్ ॥ ) 4(1)

వాట్ ఎ బ్లోసమ్డ్ బైబిల్ డే

ఇట్ ఈజ్ ద బ్లిస్‌ఫుల్ ఫైనల్ డే

కోరస్:

దట్ ఈజ్ ద సన్ రైజింగ్ డే S-O-N సన్ రైజింగ్ డే

వాట్ ఎ క్లియర్డ్ స్క్రిప్చర్ డే

వేకెన్డ్ మి టు రాప్చర్ డే

కోరస్:

దట్ ఈజ్ ద సన్ రైజింగ్ డే S-O-N సన్ రైజింగ్ డే

(॥ వాట్ ఎ బ్లోసమ్డ్ ॥) 4(1) బ్రైటర్ (॥ వాట్ ఎ ॥) ॥ గెట్ ఔట్ ॥